


# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States




సంపుటి : 23 | సంచిక : 251 | ది. 12-12-2024 | విజయవాడ | గురువారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

# పెత్తందారం కాదు.. ప్రజాసేవకులం

## రెండవ జిల్లాల కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

- 'పీపుల్ ఫస్ట్' మన విధానం
- హెల్తీ, వెల్తీ, హ్యాపీ మన నినాదం
- మానవీయ కోణంలో సమస్యల పరిష్కారం
- వైసీపీ హయాంలో పోర్టులు, సెజ్‌లు కూడా కబ్జా
- గూగుల్‌తో ఎంవోయూ గేమ్ చేంజర్
- 13న స్వర్ణాంధ్ర -2047 డాక్యుమెంట్ విడుదల
- పాలనలో మరింత వేగం పెంచుదాం





**అమరావతి,డిసెంబర్ 11 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో ప్రతి అధికారి పెత్తందారులా కాకుండా ప్రజాసేవకుడిలా పనిచేయాలని, 'పీపుల్ ఫస్ట్' అనేది మన విధానమని, 'హెల్తీ-వెల్తీ-హ్యాపీ' మన నినాదం కావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లాల కలెక్టర్లతో అన్నారు. ప్రజా సమస్యలను ఒక అధికారిలా కాకుండా.. మానవతా కోణంలో చూడాలని చెప్పారు. ప్రజలతో మన ప్రవర్తన మర్యాద పూ-ర్వకంగా ఉండాలని, మనం మంచి పనులు చేస్తే ప్రజలు కచ్చితంగా అభినందిస్తారని ముఖ్యమంత్రి అన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ ద్వారా సమస్యలు తెలుసుకోవడం, ప్రజల వినతుల వేగంగా పరిష్కరించడం అధికారుల ప్రథమ ప్రాధామ్యాలుగా ఉండాలన్నారు. బుధవారం సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వంలోని అన్ని శాఖల కార్యదర్శులు, విభాగాధిపతులు, 26 జిల్లాలకు చెందిన కలెక్టర్లతో రెండవ జిల్లా కలెక్టర్ల సమావేశం నిర్వహించిన ముఖ్యమంత్రి గడిచిన 6 నెలల పాలనపైనా, భవిష్యత్ ప్రణాళికలపైనా చర్చించారు.

**మార్పు మొదలైంది.. వెలుగులు చూస్తున్నాం :** ఆరు నెలల్లో మనమంతా రెండోసారి సమావేశం అయ్యామని అయితే మొదటి సమావేశానికి రెండవ సమావేశానికి స్పష్టమైన పురోగతి కనిపిస్తోందని ముఖ్యమంత్రి అన్నారు. మొదటి సమావేశం నాటికి రాష్ట్రంలో చీకట్లు నెలకొనగా, అవి మెల్లిగా పోయి రెండో సమావేశం కల్లా వెలుగు రావడం మొదలైందని చెప్పారు. సాధారణ పరిస్థితులు నెలకొన్న రాష్ట్రాన్ని నడిపించడం సులభంగానే ఉంటుందని, విధ్వంసం జరిగిన రాష్ట్రంలో పాలన సాగించాలంటే ఎన్నో సవాళ్లు ఎదుర్కోవాల్సి వస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు. గత ప్రభుత్వం రూ. పది లక్షల కోట్ల పైనే అప్పులు-బకాయిలు మిగిల్చి వెళ్లడమే కాదు, రెండేళ్ల పాటు రాష్ట్రానికి వచ్చే నిధులను ముందుగానే వాడేసిందని ముఖ్యమంత్రి అన్నారు. ప్రభుత్వ యంత్రాంగానికి జీతాలు ఇవ్వలేని పరిస్థితుల నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించామని, సంక్షేమం-అభివృద్ధి వైపు వడిగా అడుగులు వేస్తున్నామని చెప్పారు. గత పాలకులు పోర్టులు, సెజ్‌లు కూడా కబ్జా చేశారని.. ఇలా అన్నింటినీ ఒకొక్కటిగా సరిదిద్దుతున్నామని.. ఇందులో జిల్లాల కలెక్టర్లు చురుకైన పాత్ర పోషించాలని చెప్పారు. పీ 4 పాలసీ, జీరో పావర్టీ, ఉద్యోగాలకల్పన, జనాభావృద్ధి, జల సంరక్షణ, వ్యవసాయంలో పెట్టుబడి తగ్గించడం %-% రైతులకు లాభాలు పెంచడం.. తదితర అంశాలపై ప్రత్యేకంగా దృష్టిపెట్టాలని సూచించారు.

**కూకటి వేళ్లతో సహా తొలగించండి :** గత ప్రభుత్వంలో భూ అక్రమాలు, లిక్కర్ మాఫియా, ఇసుక దోపిడీ, గంజాయి సాగు, డ్రగ్స్ సరఫరా, ఎర్రచందనం స్మగ్లింగ్, రేషన్ బియ్యం విదేశాలకు అక్రమ రవాణా.. ఇలా అన్ని మూలాల్లోకి మాఫియా వెళ్లిపోయిందని.., ఇప్పుడు వాటిని కూకటి వేళ్లతో సహా తొలిగించాల్సిన బాధ్యత జిల్లాల కలెక్టర్లపైనే ఉందని ముఖ్యమంత్రి అన్నారు. ఎక్కడా గత ప్రభుత్వ పాలనకు సంబంధించిన ఆనవాళ్లు కనిపించకూడదని, ఏపీ బ్రాండ్‌ను దెబ్బతీసిన వారిని క్షమించొద్దని, విశ్వసనీయతను - నమ్మకాన్ని తిరిగి నిలబెట్టి రాష్ట్రానికి బ్రాండ్ ఇమేజ్ తీసుకురావాలని ముఖ్యమంత్రి మార్గదర్శనం చేశారు.

**నిరూపించుకునే అవకాశమిస్తున్నాం :** పాలనలో కూడా 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' రావాలని, ప్రభుత్వ నిర్ణయాలను వేగంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి అన్నారు. జిల్లాల కలెక్టర్లు ఒకరితో ఒకరు పోటీ పడితేనే ఫలితాలు ఆశించినట్టుగా వస్తాయన్నారు. మిమ్మల్ని మీరు నిరూపించుకునేందుకు అందరికీ అవకాశం ఇస్తున్నానని ముఖ్యమంత్రి చెప్పారు. జిల్లాకు ఏడు నియోజకవర్గాలే ఉన్నందున పాలన సులభతరమేనని, మానవ వనరుల అభివృద్ధి నుంచి శాంతి భద్రతల అమలు వరకు అన్నింటా సమర్థత చూపాలన్నారు. డబ్బులు లేవని అభివృద్ధి పనులు ఆపొద్దని, వినూత్నంగా ఆలోచించి ముందుకు సాగాలని, వచ్చే కలెక్టర్ల సమావేశం నాటికి పరిపూర్ణత రావాలన్నారు. పనిచేయని వాళ్లతో పనిచేయించాలని.. అవసరమైతే కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్లకు చెప్పారు.

**ఫలితాలు ఆలస్యమైనా కర్తవ్యం మరవొద్దు :** కొన్నిసార్లు ఫలితాలు వెంటనే రాకపోవచ్చని, అలా అని నిరుత్సాహ పడకుండా పనిచేస్తే ఎప్పటికైనా అనుకున్నది సాధిస్తామని... ఇటీవల ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ అమెరికా పర్యటనను ముఖ్యమంత్రి ఇందుకు ఉదహరించారు. లోకేష్ అమెరికా పర్యటన ఫలితంగా ఇప్పుడు రాష్ట్రానికి గూగుల్ వంటి సంస్థ విశాఖపట్నం రావాలని నిర్ణయించిందని చెప్పారు. ఇందుకు సంబంధించి బుధవారం గూగుల్‌తో రాష్ట్ర ప్రభుత్వం ఎంవోయూ చేసుకుందన్నారు. రాష్ట్రంలోని యువతతో సహా అందరికీ డిసెంబర్ 11 ఎప్పటికీ గుర్తుండిపోతుందని అన్నారు. గూగుల్‌తో ఎంవోయూ ద్వారా విశాఖపట్నం రూపురేఖలు మారి, రాష్ట్రానికి గేమ్ చేంజర్ అవుతుందన్నారు. డేటా సెంటర్‌తో పాటు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, సీ కేబుల్ వంటివి వస్తే ప్రపంచం చూపు విశాఖ వైపు ఉంటుందన్నారు. నాలెడ్జ్ సొసైటీగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలి అనుకుంటున్నామని, ఆర్టీజీఎస్‌తో గూగుల్‌ని అనుసంధానం చేస్తున్నట్టు, ఇది ప్రభుత్వంలో పెద్ద మార్పు తీసుకువస్తుందని అన్నారు.

# గూగుల్ వ్యూహాత్మక పెట్టుబడులకు కేంద్రంగా విశాఖపట్నం



**అమరావతి,డిసెంబర్ 11 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గూగుల్ వ్యూహాత్మక పెట్టుబడులకు విశాఖపట్నం కేంద్రంగా మారనుంది.గూగుల్ సంస్థకు చెందిన ప్రతినిధుల బృందం బుధవారం అమరావతిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసింది.ఈ ప్రతినిధి బృందానికి గూగుల్ గ్లోబల్ నెట్‌వర్కింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వైస్ ప్రెసిడెంట్ బికాష్ కోలే నాయకత్వం వహించారు. వివిధ కృత్రిమ మేధ కార్యక్రమాలపై సహకరించే ప్రక్రియలో భాగంగా గూగుల్ మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మధ్య డిసెంబర్ 5న విశాఖపట్నంలో జరిగిన కార్యక్రమంలో అవగాహన ఒప్పందంపై సంతకం చేసిన తర్వాత ఈ బృందం పర్యటన జరిగింది.భారతదేశంలో గూగుల్ కార్యకలాపాలు,దాని భవిష్యత్తు ప్రణాళికలు మరియు ముఖ్యంగా విశాఖపట్నం కేంద్రంగా ప్రతిపాదించిన వ్యూహాత్మక పెట్టుబడుల ప్రణాళికలపై ఈప్రతినిధి బృందం ముఖ్యమంత్రికి వివరించింది. గూగుల్ గ్లోబల్ నెట్వర్క్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ సంస్థ ఉపాధ్యక్షుడు బికాష్ కోలే మాట్లాడుతూ గూగుల్‌కు ఆంధ్రప్రదేశ్ కీలక భాగస్వామి రాష్ట్రమని పేర్కొన్నారు. భవిష్యత్తులో చేపట్టనున్న ముఖ్యమైన కొత్త కార్యక్రమాల గురించి ఆయన తన ఆసక్తిని వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి, నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తన నాయకత్వంలో చేసిన కృషి ఫలితంగా ఆర్థిక మరియు సామాజిక అభివృద్ధిపై ఐటీ రంగంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు ఐటి రంగం ఘణనీయమైన అభివృద్ధి జరిగిందని గుర్తు చేశారు. అంతేగాక దేశంలో ఐటీ రంగాన్ని ఆంధ్రప్రదేశ్ ఎలా మారుస్తుందో సియం తెలియజేశారు. రాష్ట్రంలో గూగుల్ ప్రతిపాదించిన పెట్టుబడులను స్వాగతిస్తున్నట్టు సియం చంద్రబాబు పేర్కొన్నారు. అంతేగాక గూగుల్ సంస్థకు అవసరమైన ప్రోత్సాహకాలను అందించనునచనట్టు సియం హామీ ఇచ్చారు. ఈ చర్యలు రాష్ట్రంలో పటిష్టమైన సాంకేతిక పర్యావరణ వ్యవస్థను ఏర్పాటు చేయడం మరియు ఉపాధి అవకాశాలను మెరుగు పరిచేందుకు దోహద పడనున్నాయి.లక్ష్యంగా పెట్టుకున్నాయి. గూగుల్ సంస్థ రాష్ట్ర భాగస్వామ్యంతో పురోగమిస్తున్నందున గూగుల్ గ్లోబల్ మరియు స్థానిక బృందం క్రమం తప్పకుండా నిమగ్నమవ్వడం కొనసాగించనున్నాయి.దీని కోసం రెండు వైపులా వ్యూహాత్మక సహకార అవగాహనా ఒప్పందం పై కూడా సంతకం చేశాయి.ఈకార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఐటి శాఖామాత్యులు నారా లోకేశ్ ఇటీవల తన అమెరికా పర్యటనలో భాగంగా గూగుల్ లీడర్‌షిప్‌తో తన సమావేశాన్ని గుర్తు చేసుకున్నారు.అక్కడ గూగుల్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించడానికి మరియు ఆసంస్థ యొక్క పలువురు సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లతో చర్చించే అవకాశం కూడా లభించిందని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. కొత్త ప్రభుత్వ హయాంలో ఆంధ్రప్రదేశ్ పెట్టుబడిదారుల అభిప్రాయాల్లో గణనీయమైన మార్పును సాధించింది.కొత్త ప్రభుత్వం ఏర్పడిన కొద్ది నెలల్లోనే రాష్ట్రం ఇప్పటికే రిలయన్స్ ఇండస్ట్రీస్,టాటా గ్రూప్,ఆర్సెలర్ మిట్టల్, నిప్పన్ స్టీల్ మరియు భారత్ ఫోర్జ్ వంటి గ్లోబల్ మరియు ఇండియన్ మేజర్‌ల నుండి పెద్ద ఎత్తున పెట్టుబడుల ప్రతిపాదనలను ఆకర్షించింది. ఈ పరిణామాలు కేవలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే పరిమితం కాకుండా యావత్ దేశానికి ఐటి రంగం అభివృద్ధికి ఒక గ్రోత్ ఇంజిన్‌గా దృఢంగా నిలబెట్టానున్నాయి. ఈకార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్, పరిశ్రమలు, వాణిజ్య శాఖ కార్యదర్శి డా.ఎన్. యువరాజ్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఏపీలో హెల్మెట్ల నిబంధనలు అమలు కాకపోవడంపై హైకోర్టు అసంతృప్తి

- ద్విచక్రవాహనదారులు రోడ్డెక్కితే హెల్మెట్ తప్పనిసరి
- ఏపీలో ట్రాఫిక్ నిబంధనల అమలులో నిర్లక్ష్యం కనిపిస్తోందన్న హైకోర్టు
- జరిమానాలు వేసినా చెల్లించడంలేదన్న పోలీసుల తరపు న్యాయవాది




**అమరావతి,డిసెంబర్ 11 (వార్తాప్రభ) :** ద్విచక్ర వాహనదారులు రోడ్డుపైకి వచ్చినప్పుడు హెల్మెట్ పెట్టుకోవడం తప్పనిసరి. అయితే ఏపీలో ఈ నిబంధన సరిగా అమలు కావడంలేదంటూ హైకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. హెల్మెట్ ధరించకపోవడం వల్ల రోడ్డు ప్రమాదాల్లో మృతుల సంఖ్య పెరుగుతోందని తాండవ యోగేశ్ అనే న్యాయవాది దాఖలు చేసిన పిటిషన్ పై హైకోర్టు విచారణ జరిపింది. హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపిన వారు రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తే, ఆ బాధ్యత ఎవరిదని ఏపీ హైకోర్టు ప్రశ్నించింది. పోలీసులు ఈ విషయాన్ని ఎందుకు తీవ్రంగా పరిగణించడంలేదని న్యాయమూర్తి అడిగారు. అందుకు పోలీసుల తరపు న్యాయవాది బదులిస్తూ... ట్రాఫిక్ డిపార్ట్ మెంట్ లో 8 వేల మంది సిబ్బంది అవసరమని, కానీ 1,800 మంది సిబ్బంది మాత్రమే ఉన్నారని వెల్లడించారు. హెల్మెట్ లేని వారికి జరిమానాలు విధిస్తున్నా, వారు ఆ జరిమానాలు చెల్లించడంలేదని తెలిపారు. అనంతరం, ఏపీ హైకోర్టు... ఈ వ్యవహారంలో సుమోటోగా ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేయాలని రాష్ట్ర రవాణా శాఖ కమిషనర్ ను ఆదేశించింది. అంతేకాదు, వారంలోగా కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని స్పష్టం చేశారు. అనంతరం, తదుపరి విచారణను వచ్చే వారానికి వాయిదా వేసింది. కాగా, ఈ ఏడాది జూన్ నుంచి సెప్టెంబరు మధ్య కాలంలో హెల్మెట్ ధరించని వ్యక్తులు 677 మంది రోడ్డు ప్రమాదాల్లో మరణించారని పిటిషనర్ పేర్కొన్నారు. అందుకు హైకోర్టు స్పందిస్తూ... హెల్మెట్ నిబంధనను కచ్చితంగా అమలు చేస్తే రోడ్డు ప్రమాదాల్లో మరణాల సంఖ్యను తగ్గించవచ్చని అభిప్రాయపడింది. ట్రాఫిక్ నిబంధనల అమలులో నిర్లక్ష్యం సహించరాదని పేర్కొంది. అంతేకాదు, ఏపీ హైకోర్టు మరో ఆసక్తికర వ్యాఖ్య కూడా చేసింది. కార్లలో ఏపీ నుంచి హైదరాబాద్ వెళ్లేవారు తెలంగాణ సరిహద్దులకు చేరుకున్న తర్వాతే సీట్ బెల్టులు పెట్టుకుంటున్నారని... దీన్నిబట్టే ఏపీలో రోడ్డు రవాణా నిబంధనలు ఎలా అమలు జరుగుతున్నాయో చెప్పవచ్చని వ్యాఖ్యానించింది.

# వరంగల్ నగర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

- ప్రాధాన్యతా క్రమంలో పనులు చేపట్టాలి
- నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలి
- వరంగల్ నగర అభివృద్ధిపై అధికారులతో సమీక్షించిన రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మరియు వరంగల్ జిల్లా ఇన్-ఛార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**హైదరాబాద్,డిసెంబర్ 11 (వార్తాప్రభ) :** వరంగల్ నగర అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మరియు వరంగల్ జిల్లా ఇన్-ఛార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఇటీవల గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ జిల్లా పర్యటనలో అక్కడి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అనేక హామీలు ఇచ్చారని, ఈ నేపథ్యంలో ప్రభుత్వ ప్రాధాన్యతలను దృష్టిలో పెట్టుకుని వరంగల్ నగర అభివృద్ధి పనులను యుద్ధ ప్రతిపాదికన చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వరంగల్ నగర అభివృద్ధిపై బుధవారం సచివాలయంలోని తన కార్యాలయంలో వరంగల్ జిల్లా మంత్రులు కొండా సురేఖ, ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డిలతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా వరంగల్ నగర అభివృద్ధి, ఐఆర్ఆర్, ఓఆర్ఆర్ , భద్రకాళి చెరువు, విమానాశ్రయం తదితర అంశాలపై ప్రధానంగా చర్చించారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రతి ప్రాజెక్టు కు సంబంధించిన డీపీఆర్ లను త్వరితగతిన తయారు చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. వరంగల్ నగరంలో నిర్మించే రింగ్ రోడ్డు జాతీయ రహదారులకు కనెక్టివిటీ ఉండేలా చూడాలని, ఈ ప్రాజెక్టుకు భూసేకరణను యుద్ధ ప్రాతి పదికన చేపట్టాలని సూచించారు. ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణను యుద్ధప్రాతిపదికన భద్రకాళి చెరువు శుద్దీకరణపనులను వేగవంతంగా చేపట్టాలని ఆదేశించారు. ప్రాధాన్యత క్రమంలో పనులను చేపట్టి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ శాఖ కార్యదర్శి దాన కిశోర్, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ శ్రీదేవి, మైనింగ్ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, వరంగల్, హన్మకొండ జిల్లాల కలెక్టర్ లు డాక్టర్ సత్య శారదా, పి. ప్రావీణ్య, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు

# కొనసాగుతున్న తీవ్ర అల్పపీడనం..

- దక్షిణ కోస్తా జిల్లాల్లో ఒక్కసారిగా మారిన వాతావరణం
- ఆగ్నేయ-నైరుతి బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం
- రాగల 24 గంటల్లో శ్రీలంక-తమిళనాడు తీరాల దిశగా పయనం
- నేడు, రేపు ఏపీ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో భారీ వర్షాలు



**విశాఖపట్నం,డిసెంబర్ 11 (వార్తాప్రభ) :** బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం ఏర్పడింది. ప్రస్తుతం ఇది ఆగ్నేయ-నైరుతి బంగాళాఖాతంలో కొనసాగుతోంది. ఇది క్రమంగా బలపడి వాయుగుండంగా మారే అవకాశం ఉందని భారత వాతావరణ సంస్థ (ఐఎండీ) అంచనా వేస్తోంది. రానున్న 24 గంటల్లో పశ్చిమ వాయవ్య దిశగా పయనించి శ్రీలంక-తమిళనాడు తీరాల దిశగా వస్తుందని పేర్కొంది. దీని ప్రభావంతో ఏపీ కోస్తా జిల్లాలు, రాయలసీమ, యానాం ప్రాంతాల్లో ఈ నెల 11, 12 తేదీల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ వెల్లడించింది. ఈ నెల 11 నుంచి 13 వరకు బంగాళాఖాతంలోకి మత్స్యకారులు వేటకు వెళ్లరాదని హెచ్చరికలు జారీ చేసింది. కాగా, తీవ్ర అల్పపీడనం ప్రభావంతో ఏపీ దక్షిణ కోస్తా జిల్లాల్లో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఆకాశం మేఘావృతమై ఉంది. చాలా ప్రాంతాల్లో గాలులు వీస్తున్నాయి. దాంతో చలి పెరిగింది.

# ఉమ్మడి ప్రకాశం జిల్లా వైసిపి ప్రజాప్రతినిధులతో జగన్ సమావేశం

**తాడేపల్లి,డిసెంబర్ 11 (వార్తాప్రభ) :** ముఖ్యమంత్రి చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని వైసిపి అధ్యక్షుడు వైఎస్.జగన్ ఆరోపించారు. బుధవారం ఉమ్మడి ప్రకాశం జిల్లా వైసిపి ప్రజాప్రతినిధులతో జగన్ సమావేశమయ్యారు. ఈ సందర్బంగా పార్టీ నేతలతో జగన్ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన ఆరు నెలలకే ప్రజల్లో ఎప్పుడూ చూడని వ్యతిరేకత ఈ ప్రభుత్వం పట్ల కనిపిస్తోందన్నారు. తమకు ఉన్న వ్యక్తిత్వం, విశ్వసనీయత వల్లే తాము రేపు మళ్లీ అధికారంలోకి వస్తాం అని ధీమా వ్యక్తం చేశారు. చంద్రబాబు అబద్ధాలు, మోసాల పట్ల ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని, అందుకే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని అన్నారు. ప్రతీ నెలా ఒక్కో అంశాన్ని పట్టుకుని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని జగన్ ధ్వజమెత్తారు. చంద్రబాబు వచ్చారు.. బాదుడే బాదుడు మొదలైందని వ్యాఖ్యానించారు.







హైదరాబాద్

# డిసెంబర్ 14న జాతీయ లోక్ అదాలత్!!

■ రాజీతో సత్వర పరిష్కారం ■ అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి ■ రామగుండం సీపీ ఎం.శ్రీనివాస్



**పెద్దపల్లి/ గోదావరిఖని: డిసెంబర్ 11 (వార్తాప్రభ ప్రతినిధి)** డిసెంబర్ 14న జాతీయ "లోక్ అదాలత్"ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి అని సూచించారు రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం.శ్రీనివాస్. ఈ మేరుకు బుధవారం పత్రిక ప్రకటనలో జాతీయ లోక్ అదాలత్ వివరాలను వెల్లడించారు సీపీ. ఇరువర్గాలు రాజీపడడంతో సత్వర పరిష్కారం లభిస్తుంది అని పేర్కొన్నారు. కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృధా చేసుకోవద్దని సూచించారు. జ్యుడీషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# అయ్యప్ప స్వామి మహా పడి పూజ లో బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ



**దుండిగల్ డిసెంబర్ 11 (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ గండిమైసమ్మలోని కౌన్సిలర్ సాయి యాదవ్, మల్లంపేట్ లో దుసకంటి సాయి కిరణ్ ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో నిర్వహించే అయ్యప్ప స్వామి మహా పడి పూజ మహొత్సవ కార్యక్రమంలో పాల్గొనటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రాము గౌడ్, స్థానిక నాయకులు, గురుస్వాములు, అయ్యప్ప స్వాములు, తదితరులు పాల్గొన్నారు.

# వక్తృత్వ పోటీలలో ఉమెన్స్ డిగ్రీ కళాశాల విద్యార్థులకు బహుమతులు.



**జగిత్యాల, డిసెంబర్ 11(వార్తాప్రభ)** : : వక్తృత్వ పోటీలలో ఉమెన్స్ డిగ్రీ కళాశాల విద్యార్థులు బహుమతులు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ రామకృష్ణ తెలిపారు. జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల తెలుగు విభాగం ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం, మైసూర్ భారతీయ భాషా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో మహాకవి భారతియార్ 101 వ జయంతి డిసెంబర్ 11 సందర్భంగా ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం నిర్వహించిన భారతీయ భాష ఉత్సవంలో భాగంగా 5న కళాశాలలో నిర్వహించిన వక్తృత్వ పోటీలలో బిఎస్సి మూడవ సంవత్సరం చదువుతున్న జ్యోతి లక్ష్మి కి రూ 5000 ప్రథమ బహుమతి, మూడవ సంవత్సరం చదువుతున్న అంజలీ కి ద్వితీయ బహుమతి రూ. 3000, తృతీయ బహుమతి బిఎస్సి రెండవ సంవత్సరం చదువుతున్న ఆయేషా కు రూ.2000 రూపాయల నగదు బహుమతిని గెలుచుకున్నట్లు ఉమెన్స్ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ తెలిపారు. వీరికి ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం, భారతీయ భాషా సంస్థ నగదు బహుమతితో పాటు సర్టిఫికెట్లను11 న అందించారు. ఈ కార్యక్రమానికి కన్వీనర్ గా తెలుగు సహాయాచార్యులు జి శ్రీలత వ్యవహరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. కె.రామకృష్ణ, చంద్రయ్య, ప్రమోద్ కుమార్ ,రహీం, వరప్రసాద్, వాసవి, అధ్యాపకులు తదితరులు విద్యార్థులను అభినందించారు.

# మీడియాపై దాడికి టి, యు, డబ్ల్యూ, జే( ఐజేయు) ఆధ్వర్యంలో నిరసన

■ దాడి చేసిన వారిపై కేసులు నమోదు చేయాలి. ■ జాతీయ కౌన్సిల్ సభ్యులు దుద్దుకూరు రామారావు.



**భద్రాద్రి/ కొత్తగూడెం.డిసెంబరు 11 (వార్తా ప్రభ ప్రతినిధి)** మీడియాపై దాడి చేసిన వారిపై కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలంటూ టి యు డబ్ల్యూ జే ఐ జేయు జాతీయ కౌన్సిల్ సభ్యులు దుద్దుకూరు రామారావు అన్నారు. హైదరాబాదులో మీడియాపై సినీ నటుడు మోహన్ బాబు జర్నలిస్టులపై చేసిన దాడికి నిరసనగా రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు ఇమంది ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో జర్నలిస్టు సోదరులు నిరసన తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం బస్టాండ్ సెంటర్లో ఉన్న తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద జర్నలిస్టు మిత్రులు మీడియాపై దాడులను ఖండిస్తూ నిరసన ప్రదర్శన నిర్వహించారు.. మీడియాపై దౌర్జన్యం నశించాలి, మీడియాపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి అంటూ నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. మీడియాపై దాడులను సహించబోమని జర్నలిస్టు నాయకులు మీడియా సోదరులు ఫ్లకార్డుల ప్రదర్శనతో నిరసన తెలుపుతూ హెచ్చరించారు..

# కొత్తగూడెం,పాల్వంచ హెచ్‌పి గ్యాస్ వినియోగదారులకు సూచన.



**భద్రాద్రి కొత్తగూడెం డిసెంబరు 11 (వార్తా ప్రభ ప్రతినిధి)** కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ఐన హెచ్‌పిసిఎల్ అధికారుల ఆదేశాల ప్రకారం ప్రతీ హెచ్. పి. గ్యాస్ వినియోగ దారుడు గ్యాస్ సిలిండర్ బుక్ చేశాక మీ యొక్క రిజిస్టర్డ్ మొబైల్ కు వచ్చే 4 అంకెల ఓ.టి.పి. ని విధిగా డెలివేరి బాయ్స్ కి చెప్పి గ్యాస్ సిలిండర్ తీసుకోవాలని కొత్తగూడెం , పాల్వంచ హెచ్.పీ, గ్యాస్ మేనేజర్ అనంతుల లక్ష్మీనారాయణ) ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. హెచ్.పీ గ్యాస్ వినియోగదారులు ఈ కె.వై.సి. భద్రత తనిఖీ చేయించుకోవాలని . మా డెలివేరి బాయ్స్ మీ ఇంటికి వచ్చినప్పుడు వారికి సహకరించి గ్యాస్ సిలిండర్ బుక్ చేశాక మీ యొక్క రిజిస్టర్డ్ మొబైల్ కు వచ్చిన 4 అంకెల ఓ.టి.పి. ని డెలివేరి బాయ్స్ కు చెప్పి గ్యాస్ సిలిండర్ తీసుకోవాలని మీరు డెలివేరి బాయ్ తో కానీ మా ఆఫీసు నుండి వచ్చిన మెకానిక్ తో గ్యాస్ సరఫరాలో అంతరాయం కలగకుండా ఉచితంగానే చూస్తారని తెలిపారు హెచ్. పి. సి. యల్. అధికారులు ఈనెల 25.12.2024 వరకు ఆఖరు తేదీగా నిర్ణయించారని ఒకవేళ మీరూ భద్రతా తనిఖీ చేయించుకొనిచో మీకు తదుపరిగ్యాస్ సరఫరాలో హెచ్. పి. సి. యల్. వారు తీసుకొను చర్యలకు పౌర సరఫరాల సంస్థ ఎటువంటి బాధ్యతవహించదు అని తెలిపారు

# కాంగ్రెస్ తల్లి వద్దు తెలంగాణ తల్లి ముద్దు

■ ప్రజల మనోభావాలు దెబ్బ తిన్నాయి ■ తెలంగాణ తల్లి విగ్రహానికి పాలభిషేకం చేస్తున్న డిప్యూటీ మేయర్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు



**నిజాంపేట్ డిసెంబర్ 11 (వార్తాప్రభ)** : కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహానికి చేసిన అపచారానికి నిరసనగా బుధవారం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ రాజీవ్ గృహకల్ప లో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ ల ఆధ్వర్యంలో నిజాంపేట్



మునిసిపల్ కార్పొరేషన్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు, సీనియర్ మహిళా నాయకులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి, కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని తప్పుపట్టారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నెలకొల్పిన తెలంగాణ తల్లి విగ్రహం కాంగ్రెస్ తల్లి విగ్రహం మాదిరీ ఉందని, శుభ సూచకంగా కుడి కాలు ముందు ఉండాల్సి ఉండగా,ఈ విగ్రహానికి ఎడమ కాలు ముందు పెట్టారు, సోనియా గాంధీ మెప్పు పొందాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విగ్రహాన్ని మార్చారని తెలిపారు. విగ్రహాన్ని మార్పు ప్రజల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బాలాజీ నాయక్, గాజుల సుజాత, సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు,బిఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్స్, మహిళా నాయకులు, యువ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ ప్రెస్ క్లబ్ ప్రారంభం

**మల్లాపూర్, డిసెంబర్ 11 (వార్తాప్రభ ప్రతినిధి))**: తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు ( హెచ్- 143 ) జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం ప్రెస్ క్లబ్ ను రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగుల రాంగోపాల్, జిల్లా అధ్యకుడు శికారి రామకృష్ణ బుధవారం ప్రారంభించారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు ( హెచ్- 143 ) మల్లాపూర్ మండలం సభ్యత్వ నమోదు పూర్తి కాగా నూతన అధ్యక్షుడు ముత్యాల రమేష్, ఉపాధ్యక్షుడు ఉడుగుల గంగాధర్, ప్రధాన కార్యదర్శి నూనె ఆంజనేయులు, కార్యదర్శి మోర సతీష్, క్యాషియర్ పెంబి మహేష్ , జిల్లా సెక్రటరీగా మల్లాపూర్ మండల సీనియర్ పాత్రికేయులు రుద్ర రాంప్రసాద్, గౌరవ అధ్యక్షులు సుతారి కృష్ణమాచారి తదితరులు ఎన్నికయ్యారు.

# నిరుపేద ఆడపిల్ల కుటుంబానికి పెద్ద దిక్కు కాంగ్రెస్!!

■ వివాహ ఖర్చులకోసం లక్ష రూపాయలు ఇస్తున్న మనసున్న ప్రభుత్వం ■ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆలోచన అంతా అభివృద్ధి, సంక్షేమం కోసమే ■ కాంగ్రెస్ పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు మనాలి రాజ్ ఠాకూర్



**పెద్దపల్లి/ రామగుండం: డిసెంబర్ 11 (వార్తాప్రభ ప్రతినిధి)**నిరుపేద ఆడపిల్ల కుటుంబానికి పెద్ద దిక్కు కాంగ్రెస్ ప్రభుత్వం అని కొనియాడారు రామగుండం కాంగ్రెస్ పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు మనాలి రాజ్ ఠాకూర్. ఈ మేరకు బుధవారం నియోజకవర్గం పరిధిలోని పాలకుర్తి ఎంపీడీవో కార్యాలయంలో 34 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మనాలి మాట్లాడుతూ.... వివాహ ఖర్చులకోసం లక్ష రూపాయలు ఇస్తున్న మనసున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని కొనియాడారు. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆలోచన అంతా అభివృద్ధి, సంక్షేమం కోసమే అని తెలిపారు. ఏడాదిలోనే ఇచ్చిన గ్యారెంటీలన్నీ అమలు చేసి ప్రజా పాలన సాగిస్తున్న ప్రభుత్వంపైన ప్రజలకు పూర్తి విశ్వాసం ఉన్నదని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి తహశీల్దార్, ఎంపీడీవో, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# బిజెపితోనే తెలంగాణలో అభివృద్ధి!!

■ "డబుల్ ఇంజన్ సర్కార్"తోనే అవినీతి అంతం
■ మోసపూరిత హామీల కాంగ్రెస్ ప్రభుత్వంకు కాలం చెల్లు
■ హస్తానివి 6గ్యారంటీలు, 66 అబద్ధాలు, 420 హామీలు
■ రామగుండం బిజెపి ఇన్చార్జి కందుల సంధ్యారాణి





**పెద్దపల్లి/ గోదావరిఖని: డిసెంబర్ 11 (వార్తాప్రభ ప్రతినిధి)**బిజెపితోనే తెలంగాణలో అభివృద్ధి సాధ్యం అని అన్నారు రామగుండం నియోజకవర్గం బిజెపి పార్టీ ఇన్చార్జ్ కందుల సంధ్యారాణి. ఈ మేరకు బుధవారం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఏడాది పాలన గడిచిన హామీలు పూర్తిగా అమలు చేయక ప్రజలను మోసం చేశారని ఆరోపిస్తూ బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ...... "డబుల్ ఇంజన్ సర్కార్"తోనే అవినీతి అంతం అవుతుంది అని తెలిపారు. మోసపూరిత హామీల కాంగ్రెస్ ప్రభుత్వంకు కాలం చెల్లు బాటు అవుతున్నదని అన్నారు. హస్తానివి 6గ్యారంటీలు, 66 అబద్ధాలు, 420 హామీలు అని ఎద్దేవా చేశారు. ఇచ్చిన ఏ ఒక్క గ్యారెంటీ కూడా పూర్తిగా అమలు చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విశ్వసించే స్థితిలో ప్రజలు లేరు అని అన్నారు. ప్రజాపాలన పేరిట ప్రజాధనాన్ని వృధా చేశారని ఆరోపించారు. ఉపాధి అవకాశాలు, ఉద్యోగ అవకాశాలు కల్పించలేని కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా అసత్యపు ప్రకటనలు చేస్తూనే ఉన్నదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గోమాస శ్రీనివాస్, మేరుగు హనుమంతు గౌడ్, పిడుగు కృష్ణ, కాసిపేట శివాజీ, కొండపర్తి సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితో సత్ఫలితాలు!!

■ సంస్థపై అంకితభావమే ఉత్పత్తికి మార్గం ■ మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్
■ సింగరేణి ఆర్జీవన్ జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్

**పెద్దపల్లి/ గోదావరిఖని: డిసెంబర్ 11 (వార్తాప్రభ ప్రతినిధి)**సమిష్టి కృషితో సత్ఫలితాలు సాధించవచ్చు అని స్పష్టం చేశారు సింగరేణి ఆర్జీవన్ జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్. ఈ మేరకు బుధవారం జీడికే 2, 2ఏ గనుల వద్ద మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిఎం లలిత్ కుమార్ పలు అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. సంస్థపై అంకితభావమే ఉత్పత్తి, ఉత్పాదకతకు మార్గం అని తెలిపారు. నెలల వారిగా నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, రవాణా సాధించడానికి వివిధ ప్రణాళికలను వివరించారు. సమావేశంలో ఎస్ ఓ టు జి ఎం గోపాల్ సింగ్, ఏరియా ఇంజనీర్, ఇతర అధికారులు ఆంజనేయులు, కిరణ్ బాబు, రమేష్ బాబు, అల్లావుద్దీన్, వెంకటేశ్వర్లు, శంకర్, గణేష్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థి వాటర్ బాటిల్లో గడ్డి మందు కలిపిన కారకులెవరు?

■ ఉపాధ్యాయులకు తెలిసే జరిగిందా...? ■ ఇంత జరిగినా పట్టించుకోకుండా ఉండడానికి కారణమేంటి...? ■ పిల్లల ప్రాణాలు పోయినా కూడా ఇంతేనా...? ■ స్కూల్ విద్యార్థి వాటర్ బాటిల్ లో గడ్డి మందు కలిసి నాలుగు రోజులు గడిచిన ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ■ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వకపోవడానికి గల కారణలు ఏంటి...? ■ ఉపాధ్యాయులకు తెలిసి కూడా చెప్పడం లేదా...? ■ పాఠశాలకు పిల్లలను పంపాలంటే భయం వేస్తుందని చెప్తున్నా తల్లిదండ్రులు ■ ఈ సంఘటన విషయాన్ని బయటకి చెప్పొద్దని పిల్లల్ని ఇన్చార్జి హెచ్ఎం బెదిరిస్తున్నదనే విశ్వసనీయ సమాచారం ■ ఈ అంశంపై జిల్లా కలెక్టర్ స్పందించాలంటున్న స్థానికులు

**తొర్రూరు, డిసెంబర్ 11 (వార్తా ప్రభ)**మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం చేర్లపాలెం గ్రామ ప్రభుత్వ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న శివకుమార్ అనే స్కూల్ విద్యార్థి వాటర్ బాటిల్ లో గడ్డి మందు కలిసి నాలుగు రోజులు గడుస్తున్న కూడా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయకపోవడం చర్చనీ అంశంగా మారింది. స్కూల్ విద్యార్థి వాటర్ బాటిల్ లో గడ్డి మందు కలిసిన రోజే స్కూల్ పిల్లలతోటి స్కూల్ లోని గడ్డి చావడం కొరకై గడ్డి మందు కొట్టించారని స్థానికులు చెప్పుకొస్తున్నారు. విద్యార్థులతో గడ్డి మందు కొట్టించడం ఏంటని తల్లిదండ్రుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరిగినా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయకపోవడం వల్ల ఉపాధ్యాయులకు తెలిసే జరిగిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### ఇంత జరిగినా పట్టించుకోకుండా ఉండడానికి కారణమేంటి...?

స్కూల్ విద్యార్థి వాటర్ బాటిల్ లో గడ్డి మందు కలిసి నాలుగు రోజులు అయినా ఇంతవరకు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయకపోవడం వల్ల ఉపాధ్యాయులకు తెలిసే జరుగిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.స్కూల్ విద్యార్థుల చేత గడ్డి మందు కొట్టించిన రోజే వాటర్ బాటిల్ లో గడ్డి మందు కలిసిందని స్థానికులు పలుచోట్ల చర్చించుకుంటున్నారు. ఇంత జరిగిన ఈ అంశంపై ఎలాంటి విచారణ చేపట్టకపోవడంతో ఉపాధ్యాయులపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటివరకు ఎవరు చేశారో ఎందుకు చేశారో తెలుసుకోకుండా ఏమి తెలియనట్టు ఉ





ఒడడంవల్ల ఉపాధ్యాయులపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### పిల్లల ప్రాణాలు పోయినా కూడా ఇంతేనా...?

విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయుల మీద నమ్మకంతో వారి పిల్లల వలె మా పిల్లలని కూడా చూసుకుంటారని ధైర్యంతో పిల్లల్ని స్కూలుకి పంపుతున్నారు. అలాంటి ధైర్యాన్ని కోల్పోకుండా చూడాల్సిన పరిస్థితి ఉపాధ్యాయుల మీద ఉంటుంది. కానీ చెర్లపాలెం గ్రామంలో ధైర్యాన్ని కోల్పోయే పరిస్థితి నెలకొంది. ఒక విద్యార్థి నీళ్లు తాగే వాటర్ బాటిల్ లో గడ్డి మందు కలపడం వల్ల విద్యార్థుల తల్లిదండ్రులు స్కూలుకి పంపాలంటే భయంతో గజగజ వనికే పరిస్థితి నెలకొంది. ఈ సంఘటన ఎవరు చేశారో తెలుసుకుని చర్యలు తీసుకోకపోతే పిల్లలు బడిబాటను వదిలి ఇంటి బాట పట్టే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ఈ ఘటనపై జిల్లా ఉన్నత అధికారుల చర్యలేవి..?

ప్రభుత్వ పాఠశాలలో జరిగిన ఈ ఘటనపై పలు పత్రికల్లో ప్రచురించినప్పటికీ చర్యలు తీసుకోకపోవడానికి గల కారణాలేంటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.? ఈ ఘటన వెనుక కొంతమంది రాజకీయ నాయకుల హస్తం ఉండి ఉంటుందని పలు అనుమానాలకు తావిస్తోంది.,.ఇప్పటికైనా అధికారులు స్పందించి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి దర్యాప్తు చేపించి గడ్డి మందు కలిపిన నిందితులపై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు కోరుతున్నారు.

# ఎడిటోరియల్

## నాగబాబుకు అందుకేనా మంత్రి పదవి ?

జనసేన నాయకుడు మెగా బ్రదర్ నాగబాబు కు మంత్రి పదవి అంటే అది ఒక్కసారిగా వైరల్ అయింది. ఎందుకంటే నాగబాబు 2024 ఎన్నికల్లో ఎక్కడా పోటీ చేయలేదు. ప్రస్తుతానికి ఆయన ఏ చట్ట సభలోనూ సభ్యుడు కారు, అటువంటి నాగబాబుకు హఠాత్తుగా అమాత్య కిరీటం వరించి వస్తే అంతకంటే హాట్ టాపిక్ పొలిటికల్ గా ఏమి ఉంటుంది అని అంటున్నారు.ఇదిలా ఉంటే నాగబాబుకు మంత్రి పదవి వరించడం వెనక చాలా సమీకరణలు పనిచేశాయని అంటున్నారు. అంతే కాదు భారీ వ్యూహాలు కూడా ఉన్నాయని అంటున్నారు. మొత్తం మీద చూస్తే నాగబాబుకు మంత్రి పదవి దక్కడం అన్న దాని వెనక ఏమి జరిగి ఉంటుంది అన్నది చూస్తే ఆసక్తికరంగానే ఉందని అంటున్నారు.నిజానికి నాగబాబు ఎంపీ కావాలని అనుకున్నారు. ఆయన 2019లో నరసాపురం నుంచి పోటీ చేసి ఓటమి పాలు అయ్యారు. 2024 లో అనకాపల్లి నుంచి ఎంపీగా అయ్యేందుకు ప్రచారం స్టార్ట్ చేసి అంతా సిద్ధం చేసుకుని డ్రాప్ అయ్యారు. పొత్తుల కారణంగా ఆయన సీటు బీజేపీకి వెళ్ళింది.ఇక నాగబాబు పార్లమెంట్ మెట్లు ఎక్కాలీ అంటే మరో మార్గమే లేదా అంటే ఎందుకు లేదూ రాజ్యసభ ఉంది అని కూడా చెప్పవచ్చు. మరి రాజ్యసభ ద్వారా నాగబాబు వెళ్లాల్సింది ఎమ్మెల్సీగా అయి ఏపీలో మంత్రిగా ఎందుకు కుదురుకుంటున్నారు అన్నదే కదా ఎడ తెగని చర్చ.ఇక్కడే బిగ్ ట్విస్ట్ ఉంది. నాగబాబు రాజ్యసభకు నెగ్గితే కచ్చితంగా కేంద్ర కేబినెట్ లో ఆయనకు బెర్త్ ఖాయంగా ఉంటుంది. పవన్ అంటే ఎంతో ఇష్టపడే ప్రధాని నరేంద్ర మోడీ ఆయన పార్టీకి కూడా ఒక కేబినెట్ బెర్త్ కచ్చితంగా ఇస్తారు. రెండు ఎంపీలు ఉన్న జేడీఎస్ కి కేబినెట్ మినిస్టర్ ఇవ్వగా లేనిది అదే రెండు ఎంపీలు ఉన్న నమ్మకమైన జనసేనకు ఎందుకు ఇవ్వరు. అలా చూస్తే కనుక నాగబాబు డ్యాం ష్యూర్ గా కేంద్ర మంత్రి అయి తీరుతారు అన్న మాట.మరి ఆయన కేంద్ర మంత్రి అయితే ఆ లెక్కే వేరు కదా. ఆ దర్జాయే వేరు కదా. నిజానికి కేంద్రంలో జనసేన చక్రం తిప్పేందుకు కూడా ఎంతో వీలు ఉంటుంది. మరి అంతటి గోల్డెన్ చాన్స్ ఎందుకు వదులుకున్నారు అంటే జనసేన అధినాయకత్వం ఏమీ అలా ఆలోచించలేదు, ఏ చాన్సూ వదులుకోలేదు.అయితే ఇక్కడే టీడీపీ మంత్రాంగం మీద అందరికీ డౌట్లు వస్తున్నాయి. జాతీయ స్థాయిలో జనసేన ప్రభ వెలగకుండా నాగబాబుని ఏపీలోనే మంత్రిగా చేసి ఇక్కడే ఉంచుతున్నారు అని అంటున్నారు. నాగబాబుకు కేంద్ర మంత్రి పదవి రావడం అన్నది నారా లోకేష్ కి ఇష్టం లేదు అన్నది పుకారుగా ఒక వార్త షికారు చేస్తోంది.కేంద్ర మంత్రివర్గంలో ఉంటే టీడీపీయే ఏపీ నుంచి ఉండాలి తప్ప జనసేన ఉండరాదు అన్న ఆలోచన ఏదో ఉంది అని అంటున్నారు. అలా లోకేష్ భావించడం వల్లనే నాగబాబుకు రాజ్యసభ సీటు దక్కకుండా పోయింది అని అంటున్నారు. ఇది జనసేనలో చర్చగా సాగుతోంది అని అంటున్నారు. ఇది ఎంతవరకూ నిజమో తెలియదు కానీ ఈ విధంగా ప్రచారం అయితే సాగుతోంది.ఇక కేంద్రంలో మంత్రిగా నాగబాబు ఉంటే జనసేనకు ఎంతో పవర్ వస్తుందని అది టీడీపీకే ఇబ్బంది అవుతుందని అంటున్నారు. అది ఏ రకమైన ఇబ్బందో చెప్పడం లేదు, ఎలా వస్తుందో కూడా చెప్పడం లేదు కానీ మొత్తానికి నాగబాబుకు కేంద్ర మంత్రి పదవి రాకుండా బ్రేకులు వేశారు అన్నది మాత్రం చర్చ సాగుతోంది.ఇక నాగబాబుకు రాష్ట్ర మంత్రివర్గంలో పదవి ఆఫర్ చేయడం పట్ల కూడా జనసేనలో పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది. ఇలా ఒకే కేబినెట్ లో అన్నదమ్ములు మంత్రులుగా ఉండడం మంచి పరిణామమేనా అన్నది కూడా చర్చగా ఉంది. అంతే కాదు దీని వల్ల విపక్ష వైసీపీకి విమర్శించేందుకు అవకాశం ఇచ్చినట్లుగా ఉందని కూడా అంటున్నారు.ఇక నాగబాబుకి మంత్రి పదవి ఇస్తే ప్రజలలో పవన్ కళ్యాణ్ ఇమేజ్ కూడా బాగా తగ్గుతుంది అన్నది కూడా ఇంకో చర్చగా ముందుకు వస్తోంది. అంతా తమ ఇంట్లో వారికే పదవులు ఇప్పించుకుంటున్నారు అన్న భావన ఏర్పడితే అది జనసేన అభివృద్ధికి కూడా ఆటంకంగా మారుతుంది అని అంటున్నారు. అలా పవన్ క్రేజ్ కూడా పొలిటికల్ గా తగ్గుతుంది అని అంటున్నారు.మరి ఇదంతా చేయడం వల్ల జనసేనకు లాభమా నష్టమా అంటే కచ్చితంగా నష్టమే అని అంటున్నారు. ఎటూ పవన్ ఏపీ కేబినెట్ లో ఉన్నారు. అందువల్ల మరో మంత్రి పోస్టు బలమైన ఇంకో సామాజిక వర్గానికి ఇప్పించుకుని నాగబాబుకు రాజ్యసభకు పంపించి అక్కడ కేంద్ర మంత్రిగా చేసుకుని ఉంటే పవన్ క్రేజే కాదు జనసేన ఫ్యూచర్ కూడా వేరే లెవెల్ లో ఉండేదని అంటున్నారు. మరి ఈ విషయంలో పవన్ ఏ విధంగా ఆలోచిస్తున్నారో కూడా చూడాలని అంటున్నారు.

## సిక్కు కుటుంబం ఫిర్యాదు.. స్పందించిన మంత్రి నారా లోకేశ్



**అమరావతి:నవంబర్ 11 వార్తా ప్రభ ప్రతినిధి** భూ అక్రమాలపై 'ఎక్స్'లో సిక్కు కుటుంబం మంత్రి నారా లోకేశ్‌కు ఫిర్యాదు చేసింది. శ్రీకాకుళం జిల్లా కంచిలి పరిధిలోని తమ పూర్వీకుల భూమి కబ్జాకు గురైందని హర్జీవ్‌సింగ్ అనే వ్యక్తి ఫిర్యాదు చేశారు. అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. దీనిపై మంత్రి లోకేశ్ స్పందించారు. తక్షణమే సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

## మాస్టారు ఉద్బోధ




కష్టాలకు క్రుంగకు
నష్టాలకు జడియకు
అవి మన సామర్థ్యాలు
వెలికితీయు సదనాలు
విజయాలకు పొంగకు
డాంబికమే చూపకు
వినయము ఆభరణము
అది కంఠభూషణము
అసూయ రానీయకు
బ్రతుకు బలి చేసుకోకు
ఆలోచన అవసరము
ఆచరణే ముఖ్యము
బద్ధకంగా ఉండకు
చురుకుదనము వీడకు
శ్రమైక్య సౌందర్యము
బాగు చేయు జీవితము
వేషాలే వేయకు
మోసలే చేయకు

యదార్థత విలువైనది
గౌరవము తెచ్చునది
పెద్దలను నొప్పించకు
కోపము తెప్పించకు
వారుంటే శుభములు
బాగుపడును బ్రతుకులు

**-గద్వాల సోమన్న**
9966414580

# వేదిక ఒక్కటే.. కానీ పశ్చిమ తెదేపా నాయకుల దారులు మాత్రం వేర్వేరుగా.........

- ప్రతిపక్ష హోదాలో ఆనాటి వైసీపీ ప్రభుత్వం పై ఉమ్మడి పోరాటాలు
- అధికారంలో ఉన్నప్పుడు తెదేపా నాయకులు ఎవరికి వారే యమునా తీరే....

**(యేమినేని వెంకట రమణ)**







**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాజకీయ శత్రువుపై ఉమ్మడి పోరాటం చేసి ప్రజా సమస్యలపై అలుపెరుగని ఉద్యమాన్ని ఉదృతం చేసిన పశ్చిమ తెదేపా నాయకులు ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికార పగ్గాలు చేజిక్కిన తరువాత ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా మారింది. ఆనాటి ఐక్యత నేడు ఏమయిందో... పశ్చిమ తెదేపా నాయకులే చెప్పాలి. ఇలా ఎవరికి వారే విడిపోయిన ప్రభావం చోటా మోటా నాయకులు, కార్యకర్తలు వీరిమధ్య నలిగిపోతున్నామని గగ్గోలు పెడుతున్నారు. పశ్చిమ నియోజకవర్గం కంచె లేని పంటలా మారింది. కింది స్థాయి కార్యకర్తలు గతంలో ఏదైనా తెదేపా పార్ట్ కార్యక్రమాలు చేపడితే ఫలానా నాయకుడ్ని పిలిశావా అంటూ గుర్తు చేసి మరీ పిలిపించి అందరూ కలిసి పండుగ వాతావరణంలా ఆ కార్యక్రమాలు నిర్వహించేవారు. నేడు పరిస్థితి భిన్నంగా మారిపోయింది. ఎరా వాడ్ని పిలిచావా....ఐతే నేను రాను అంటూ ముఖంముందే చెప్పేస్తున్న పరిస్థితి నెలకొంది. అస్సలు పశ్చిమ నియోజకవర్గ తెదేపా నాయకులు ఓ గొడుగు కిందకు రావాలంటే ఇంచార్జి అనే పెద్ద తలకాయ ఉండాలనే ఆలోచనలు కూడా అధిష్ఠానంకి రావడంలేదు. బుధవారం పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని కొత్తపేట నెహ్రూ బొమ్మ సెంటర్లో పశ్చిమ మహిళా టీమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన తెదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమానికి తెదేపా నాయకులు బుద్దా వెంకన్న....నాగుల్ మీరా....ఎమ్ ఎస్ బేగ్ లు హాజరయ్యారు. ఐతే ఈ ముగ్గురూ ఒకరు ముఖం ఒకరు చూడకుండా...వేర్వేరుగా ఈ కార్యక్రమంలో పాల్గొని ఫోటోలు దిగి వెళ్లారు. ఈ ఒక్క సంఘటన పశ్చిమ తెదేపా నాయకుల్లో ఏ స్థాయిలో అనైక్యత రాగం విన్పిస్తుందో ఎవ్వరూ విడమర్చి చెప్పనవసరం లేదని పశ్చిమ తెదేపా నాయకుల్లోనే భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.తెలుగుదేశం పార్టీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో విజయవాడ ఎమ్ పి కేశినేని శివనాథ్ (చిన్ని) సారథ్యంలో పశ్చిమ నియోజకవర్గం తెలుగు మహిళా టీమ్ ఆధ్వర్యంలో స్థానిక నెహ్రూబొమ్మ సెంటర్లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమం విస్తృత స్థాయిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి నాగులు మీరా , మాజీ ఎమ్మెల్సీ బుద్ధ వెంకన్న, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్ ఎస్ బేగ్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కలిసి మెలిసి రాలేదు సుమా..... నియోజకవర్గం తెలుగు మహిళా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అధ్యక్షులు సుఖాసి సరిత సెక్రెటరీ ఎస్ కే నసీమా , వాణిజ్య విభాగ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సోలంకి రాజు,ఎస్ సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దళిత రత్న పరుస పోగు రాజేష్ , పాల మాధవ్ , 51వ డివిజన్ అధ్యక్షులుకుంచం దుర్గారావు, కస్టర్ ఇంచార్జ్ సుకాసి కిరణ్ కుమార్, తెలుగు మహిళా టీం నాయకులు కార్యకర్తలు కమిటీ సభ్యులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఉదయం సభ్యత నమోదు జరిగింది. ఐతే ఈ వేదిక సాక్షి గా ఎవరెవ్వరి మధ్య ఎంతెంత దూరం అనే విషయం స్పష్టమయిందనే చెప్పాలి.

# పోనుగుపాటి వారి నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న దారపనేని, అడుసుమల్లి

**కనిగిరి నవంబర్ 11 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు గ్రామస్తులు దారపనేని అంకయ్య ధర్మపత్ని కొండయ్య దంపతుల ఏకైక కుమారుడు పృధ్వి, మండలంలోని కోడిగుంపల గ్రామస్తులు పోనుగుపాటి రమణయ్య (టీచర్) ధర్మపత్ని రత్తమ్మ గార్ల కుమార్తె సాహితిల నిశ్చితార్థ వేడుకలు కోడిగుంపల గ్రామంలో బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ నిశ్చితార్థ వేడుకల్లో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, అచ్చమాంబ దేవస్థానం చైర్మన్ అడుసుమల్లి నరసింహులు పాల్గొని వధువును అక్షింతలతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కోడి గుంపుల గ్రామ సర్పంచ్ పోనుగుపాటి చెన్నమ్మ, గ్రామ టిడిపి పార్టీ అధ్యక్షులు



పోనుగుపాటి మాల్యాద్రి, సంధి రెడ్డి మాలకొండయ్య, లక్ష్మీదేవి దంపతులు, కాకొల్లు వెంకటేశ్వర్లు, అనసూయ దంపతులు, అడుసుమల్లి నరసింహులు కొండమ్మ దంపతులు, గొడుగులూరి నరసింహులు, మాలకొండ రాయుడు, సంధి రెడ్డి బాబి, సంది రెడ్డి మాలకొండయ్య, చెంచమ్మ దంపతులు, దుద్దుకూరి యోగానంద్, దుద్దుకూరి మల్లికార్జున, గల్లా చెన్నయ్య, ఇరిగినేని ప్రసాద్, దారపనేని రాజేంద్రప్రసాద్, దారపనేని దేవరింటి కృష్ణ, పలువురు ఉపాధ్యాయులు, పోనుగుపాటి వారి కుటుంబ సభ్యులు, దారపనేని వారి కుటుంబ సభ్యులు, ఇరిగినేని వారి కుటుంబ సభ్యులు, సంధి రెడ్డి వారి కుటుంబ సభ్యులు, భారీ సంఖ్యలో హాజరై కోడిగుంపల గ్రామంలో నిశ్చితార్థ సంబరాల్లో పాల్గొన్నారు.

# ఉల్లాసంగా సాగుతున్న కృష్ణ తరంగ్ ..




**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 11 :- (వార్తా ప్రభ ప్రతినిధి)**కృష్ణ యూనివర్సిటీ పాతబస్తీ లోని కేబీఎన్ కళాశాలలో నిర్వహిస్తున్న కృష్ణ తరంగ్ కార్యక్రమం రెండో రోజు విద్యార్థుల కేరింతల నడుమ ఉల్లాసంగా ఉత్సాహంగా కొనసాగుతోంది.. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 27 కళాశాలల నుంచి సుమారు 580 మంది విద్యార్థులు వివిధ విభాగాల పోటీలలో పాల్గొని తమ ప్రతిభ పాటవాలు చాటారు. రెండవ రోజున బుధవారం




ఎలక్యూషన్,గ్రూప్ సాంగ్, రంగోలి,డిబేట్,స్పాట్ పెయింటింగ్ వంటి పోటీలలో విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. కాగా నేడు అనగా గురువారం కార్యక్రమానికి ముగింపు పలకనున్నారు. విజేతలను ప్రకటించి వారికి బహుమతి కార్యక్రమాన్ని నిర్వహిస్తారని కేబీఎన్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి కృష్ణవేణి తెలిపారు. బుధవారం కార్యక్రమాలను ఎస్ కే పి వి హిందూ హై స్కూల్స్ కమిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వి నారాయణరావు, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, పి ఎల్ రమేష్, డాక్టర్ కప్పగంతు రామకృష్ణ తదితరులు పర్యవేక్షించారు.

# సుజనా చౌదరి దాతృత్వం

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పశ్చిమ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజన చౌదరి) ఆదేశాలతో ఇటీవల అనారోగ్యంతో మరణించిన పలివెల ప్రసాద్ కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు.లంబాడిపేటకు చెందిన టిడిపి కార్యకర్త పలివెల ప్రసాద్ (54) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. నిరుపేద అయిన ప్రసాద్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేయాలని సీనియర్ తెదేపా నాయకులు గుర్రంకొండ, 46 వ డివిజన్ టిడిపి అధ్యక్షులు ధీటి ప్రభుదాస్ సుజనా దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే ఆర్థిక సాయం అందజేయాలని ఆదేశాలు జారీచేశారు. ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది బుధవారం వారి కుటుంబాన్ని పరామర్శించి సాయం అందించారు . హర్షద్, సురేష్, శివ, మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు.వించిపేటకు చెందిన తోట వసంతకుమారి అనారోగ్యంతో బాధపడుతూ ఎన్డీఏ కార్యాలయాన్ని సంప్రదించగా మందుల నిమిత్తం తోట వసంతకుమారికి కార్యాలయ సిబ్బంది ఆర్థిక సాయం అందించి భరోసానిచ్చారు. ఎమ్మెల్యే సుజనా కు వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

# రాష్ట్రంలో 70 లక్షల మైలు రాయి దాటిన తెదేపా సభ్యత్వాలు

## తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్ ఎస్ బేగ్



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్రంలో తెదేపా సభ్యత్వ నమోదు 70 లక్షల మైలురాయి దాటిందని రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్ ఎస్ బేగ్ అన్నారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం స్థానిక నెహ్రూ బొమ్మ సెంటర్లో నియోజకవర్గం మహిళ అధ్యక్షురాలు సుకాసి సరిత , ప్రధాన కార్యదర్శి షేక్ నసీమా, కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ( 2024 - 2026 ) నమోదు కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్.ఎస్.బేగ్ పై విధంగా ప్రతికటించారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సభ్యత నమోదు కార్యక్రమం ఆంధ్ర రాష్ట్రంలో విస్తృతంగా చేయాలని రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన ఆదేశాన్ని అనుసరించి విజయవంతంగా 70 లక్షల సభ్యత్వాలను రాష్ట్రంలో నమోదు చేశారన్నారు. అలాగే విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో 22 డివిజన్లో ఇంటింటికి వెళ్లి విస్తృతంగా సభ్యత్వం నమోదు చేయాలని పిలుపునిచ్చారు.

# మాజీ మంత్రి పేర్ని నాని సతీమణి పై కేసు నమోదు




**మచిలీపట్నం డిసెంబరు 11 (వార్తా ప్రభ ప్రతినిధి)**మాజీమంత్రి పేర్ని వెంకట్రామయ్య నాని సతీమణి పేర్ని జయసుధ పై బందర్ తాలూకా పోలీస్ స్టేషన్ కృష్ణాజిల్లా సివిల్ సప్లై అసిస్టెంట్ మేనేజర్ కోటిరెడ్డి ఫిర్యాదు చేశారు. సేకరించిన వివరాలు ప్రకారం బందరు మండలం పొట్లపాలెం గ్రామంలో మాజీమంత్రి పేర్ని వెంకట్రామయ్య నాని సతీమణి పేర్ని జయసుధ పేరుపై గోడౌన్ ను నిర్మించారు. ఈ గోడౌన్ ను సివిల్ సప్లై అధికారులకు బఫర్ గోడౌన్ గా అద్దెకు ఇచ్చారు. ఈ గోడౌన్ లో సివిల్ సప్లై అధికారులు రేషన్ బియ్యం నిల్వలు ఉంచారు.ఇటీవల కాలంలో జయసుధ పేరుపై ఉన్న గోడౌన్ లో రేషన్ బియ్యం నిల్వలు భారీగా వ్యత్యాసం రావడంతో కృష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ అధికారులకు సమాచారం అందించడంతో గోడంపై విజిలెన్స్, సివిల్ సప్లై కృష్ణాజిల్లా అధికారులు తనిఖీ చేపట్టారు. ఈ తనిఖీలలో 3704 బస్తాలు షాటేజ్ ఉందని గుర్తించారు. అధికారుల సూచన మేరకు బందరు మండలం తాలూకా పోలీస్ స్టేషన్లో సివిల్ సప్లై అసిస్టెంట్ మేనేజర్ కోటిరెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# మెడిక్యూర్ హాస్పిటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర తో కలిసి పాల్గొన్న ఆకుపాటి



**కనిగిరి డిసెంబర్ 11 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన పోతురాజు వెంకటరత్నం కుమారుడు డాక్టర్ పోతురాజు శ్రీనాథ్ ఒంగోలు పట్టణంలో బుధవారం నూతనంగా ప్రారంభించిన మెడిక్యూర్ హాస్పిటల్ ను కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి తో కలిసి ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకు పాటీ వెంకటేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి, ఆకుపాటి వెంకటేష్ లు డాక్టర్ పోతురాజు శ్రీనాథ్ కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సి ఎస్ పురం మాజీ సింగిల్ విండో అధ్యక్షులు,బోయళ్ల నారాయణరెడ్డి, పామూరు అడాప్టర్ మెంటా నరసింహారావు, ఉప్పలపాటి హరిబాబు, వరి కూటి చిరంజీవి, నీరు కట్టు నాయబ్ రసూల్, తదితరులు పాల్గొని డాక్టర్ పోతురాజు శ్రీనాథ్ కు అభినందనలు తెలిపారు.

# ఆర్థిక ప్రణాళికపై అవగాహన సదస్సు



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 11 :(వార్తా ప్రభ ప్రతినిధి )**2024 విజయవాడ వన్టౌన్లోని పొట్టి శ్రీరాములు చలవాది మల్లిఖార్జున రావు కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (అటానమస్) కళాశాలలోని మేనేజ్మెంట్ స్టడీస్ విభాగం ఆధ్వర్యంలో బుధవారం ఆర్థిక ప్రణాళిక పై సదస్సు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి యాంజెల్ వన్ లిమిటెడ్ ప్రాంతీయ శిక్షణ మేనేజర్ అమృత జ్యోతి దత్త ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన ప్రథమ మరియు ద్వితీయ ఎం.బి.ఎ విద్యార్థులనుఉద్దేశించి ముఖ్యమైన ఆర్థిక విశ్లేషణ విధానాలను వివరించారు. ముఖ్యంగా, సెక్యూరిటీస్ మార్కెట్లోప్రాథమిక విశ్లేషణ, సాంకేతిక విశ్లేషణ అంశాలను వాస్తవ ఉదాహరణలతో వివరిస్తూ, మార్కెట్ లో అనుసరించవలసిన వ్యూహాలనువివరించారు.ఈ సదస్సు విద్యార్థులకు ఆర్థిక ప్రణాళిక గురించి లోతైన అవగాహన కల్పించింది. మార్కెట్లోనిసంక్లిష్టతలను అర్థం చేసుకోవడానికి మరియు విశ్లేషణా విధానాల పట్ల ఆసక్తిని పెంపొందించడానికి ఈ కార్యక్రమం ఉపయోగపడింది. సెక్యూరిటీస్ మార్కెట్లో ప్రాథమికంగా పునాది ఏర్పరచుకోవడంలో, మరియుమార్కెట్ గమనాలను సాంకేతికంగా విశ్లేషించడంలో ఈ సదస్సు ముఖ్యమైన మార్గనిర్దేశకంగా నిలిచింది.విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని తనకున్న సందేహాలను నివృత్తి చేసుకోవడంతో పాటు భవిష్యత్ఆర్థిక ప్రణాళికల్లో ఎంతగానో ఉపయోగపడే జ్ఞానాన్ని పొందారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులవ్యక్తిగత మరియు వృత్తిపరమైన అభివృద్ధికి తోడ్పడతాయని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ చిత్తా అమర్ సుధీర్ (సెక్రటరీ), కాజా రాఘవయ్య (ట్రెజరర్),డాక్టర్ పి. శర్వాణ కుమార్ గారు ప్రిన్సిపాల్, మేనేజ్మెంట్ స్టడీస్ విభాగాధిపతి డాక్టర్ విజయ దుర్గాప్రసాద్ , విభాగ అధ్యాపకులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.

# రైతు సమస్యలపై ఈనెల 13న నిరసనకు వైసీపీ పిలుపు

## –వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త మల్లాది విష్ణు

**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 11(వార్తా ప్రభ ప్రతినిధి)**రైతుల పట్ల కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఈ నెల 13న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటానికి సిద్ధమైందని వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు వెల్లడించారు. కూటమి సర్కారు అధికారంలోకి వచ్చాక అన్నదాతలను రోడ్డున పడేసిందని.. తుపాను ప్రభావంతో ఏపీలో వర్షాలు కురుస్తాయని తెలిసినా రైతులను అప్రమత్తం చేయలేదని మండిపడ్డారు. ఫలితంగా రైతులు పగలూ రాత్రీ తేడా లేకుండా ధాన్యం రాసుల దగ్గర 10%–%15 రోజుల పాటు కాపలా కాయాల్సిన దుస్థితి నెలకొందన్నారు. పంటల కొనుగోలు ప్రణాళిక రూపకల్పనలో ప్రభుత్వం దారుణంగా విఫలమైందని దుయ్యబట్టారు. అదే గత వైసీపీ ప్రభుత్వంలో రైతు భరోసా కేంద్రాలున్నాయనే భరోసా అన్నదాతలలో ఉండేదని.. పంట కోతకొచ్చే సమయానికి మద్దతు ధరకు ప్రభుత్వమే కొనుగోలు చేసేదని గుర్తుచేశారు. 2014%–%19 మధ్య గత టీడీపీ పాలనలో 17.94 లక్షల మంది రైతుల నుంచి రూ.40,237 కోట్ల విలువైన 2.65 కోట్ల టన్నుల ధాన్యాన్ని సేకరిస్తే.. 2019%–%24 మధ్య తమ హయాంలో 39 లక్షల మంది రైతుల నుంచి రూ.67,906 కోట్ల విలువైన 3.53 కోట్ల టన్నుల ధాన్యాన్ని సేకరించినట్లు చెప్పారు. అంతేకాకుండా గన్నీ సంచులు, లేబర్, రవాణా చార్జీలను ప్రభుత్వమే అదనంగా ఇస్తూ వచ్చిందన్నారు. పైగా గతేడాది ఇదే సమయంలో వచ్చిన మిచాంగ్ తుఫాను సమయంలో రైతులను ఆదుకునేందుకు జిల్లాకో సీనియర్ ఐఎఎస్ అధికారిని నియమించి రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేసినట్లు గుర్తుచేశారు. కళ్లాల నుంచి ధాన్యాన్ని తరలించేందుకు ఇబ్బంది లేకుండా ఉండేందుకు నాడు ప్రతీ జిల్లాకు రూ.కోటి కార్పస్ ఫండ్ కూడా ఇచ్చినట్లు చెప్పారు.

**మద్దతు ధర ఎండమావిగా మారింది** కూటమి ప్రభుత్వంలో మద్దతు ధర దక్కడం రైతులకు ఎండమావిగా మారిందని మల్లాది విష్ణు ఆవేదన వ్యక్తం చేశారు. అదే జగనన్న ప్రభుత్వంలో ఏ ఒక్క రైతు తమకు మద్దతు ధర దక్కలేదని రోడ్డుమీదకు రాలేదని.. కేవలం 21 రోజుల్లోనే డబ్బులు అన్నదాతల ఖాతాలలో జమయ్యేవన్నారు. తేమ శాతం ఎక్కువగా ఉన్నా కూడా రైతన్నలకు మద్దతు ధర లభించిందన్నారు. కానీ ఇప్పుడు ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని అవకాశంగా చేసుకుని దళారులు, మిల్లర్లు రైతుల కష్టాన్ని దోచుకుంటున్నారని ఆరోపించారు. తేమ శాతం సాకుగా చూపి రైతులను దోపిడీకి గురి చేస్తున్నారని.. బస్తాకు రూ.300%–% రూ.400 నష్టానికి రైతులు ధాన్యం అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. అలాగే పంట నష్టానికి సంబంధించి 2014–19 మధ్య 30.85 లక్షల మందికి రూ.3,411 కోట్ల పరిహారం చెల్లిస్తే.. వైసీపీ ప్రభుత్వ హయాంలో 54.55 లక్షల మందికి రూ.7,802 కోట్ల బీమా పరిహారాన్ని నేరుగా వారి ఖాతాలకు జమ చేసినట్లు వెల్లడించారు. పైగా రైతుల తరపున ఐదేళ్లలో రూ.3,022 కోట్ల ప్రీమియం మొత్తాన్ని తమ ప్రభుత్వమే బీమా కంపెనీలకు చెల్లించిందని తెలియజేశారు. రైతుల విషయంలో దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి కన్న కలలను.. వైఎస్



జగన్మోహన్ రెడ్డి సాకారం చేశారని మల్లాది విష్ణు పేర్కొన్నారు. ఉచిత వ్యవసాయ విద్యుత్ సబ్సిడీ కోసం రూ. 43,744 కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా 53.58 లక్షల మంది రైతన్నలకు రూ. 34,378 కోట్లను రైతు భరోసా కింద అందించడం జరిగిందన్నారు. ఒక్క సెంట్రల్ నియోజకవర్గంలోనే రైతుభరోసా ద్వారా దాదాపు వంద మంది అన్నదాతలకు రూ. 44.36 లక్షల లబ్ధి చేకూర్చినట్లు వివరించారు. కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక రైతు భరోసా కేంద్రాలు, ఉచిత పంటల బీమా, సున్నావడ్డీ రాయితీలను రద్దు చేసిందని మండిపడ్డారు. ప్రతి రైతుకు రూ.20వేల చొప్పున ఇస్తామన్న పెట్టుబడి సాయం కూడా ఇవ్వలేదన్నారు. కనుక రైతన్నల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 13న అన్నదాతలతో కలిసి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కలెక్టర్ల కార్యాలయాలకు ర్యాలీగా వెళ్లి జిల్లా కలెక్టర్లకు వినతిపత్రం ఇవ్వనున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా రైతాంగానికి, పార్టీ శ్రేణులకు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# ఘనంగా యలమంచిలి కార్తీక్ జన్మదిన వేడుకలు



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పశ్చిమ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ చౌదరి తనయుడు యలమంచిలి కార్తీక్ జన్మదిన వేడుకలను కూటమి నేతలు భవానిపురం లోని ఎన్డీఏ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ కూటమి నేతలతో కలిసి కేక్ కట్ చేశారు. స్వీట్లు పంచిపెట్టారు. అడ్డూరి శ్రీరామ్ మాట్లాడుతూ ఎంత ఎదిగిన ఒదిగి ఉండే మనస్తత్వం కార్తీక్ బాబుదని అన్నారు . ప్రజాసేవలో ఎల్లప్పుడు ముందుండే కార్తీక్ మరెన్నో పుట్టినరోజులను జరుపుకొని ఉన్నత శిఖరాలను చేరాలని ఆకాంక్షించారు. . బిజెపి యువ నాయకులు పైలా సురేష్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. కరకట్ట వద్ద గల చిగురు నవజీవన్ బాల భవన్ లోని బాలలకు అల్పాహారం, బ్రెడ్, పండ్లు , పాలు పంపిణీ చేశారు. బాలల సమక్షంలో కేక్ కట్ చేశారు, భవానిపురం వెంకట వృద్ధాశ్రమంలోని వృద్ధులకు చీరలు, దుస్తులు,పండ్లు అందజేశారు. పైలా సురేష్ మాట్లాడుతూ పశ్చిమ ప్రజల కష్ట సుఖాలలో పాలుపంచుకునే యువ నాయకుడు కార్తీక్ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు.భవానిపురంలోని ఎన్డీఏ కార్యాలయంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో కూటమి నేతలు బోగవల్లి శ్రీధర్, బి ఎస్ కె పట్నాయక్, గుర్రంకొండ, గుడివాడ నరేంద్ర రాఘవ, ఉమ్మడి వెంకటేశ్వరరావు, పత్తి నాగేశ్వరరావు, అర్షద్, పి వి చిన్న సుబ్బయ్య, వేరుకొండ ఉమాకాంత్, తాజుద్దీన్, రేఖపల్లి శ్రీను, బొమ్ము గోవిందు, ఏలూరి శరత్, ప్రదీప్ రాజ్, దొడ్ల రాజా, పగడాల కృష్ణ, వేంపల్లి గౌరీ శంకర్, నాగోతి రామారావు, బుల్లబ్బాయి, తిరుపతి సురేష్, తిరుపతి అనూష, ముదిగొండ శివ, భాను, ముదిరాజ్ శివాజీ, మల్లీ , అఖిల్, పచ్చిపులుసు ప్రసాద్, దేవిన హరిప్రసాద్, బెవరశ్రీను,మల్లెపు విజయలక్ష్మి, రౌతు రమ్య, చింతా బాబి, మంతెన తరుణ్ కూటమి నేతలు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు .

# 14న నీటి సంఘాల ఎన్నికలు



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 11 (వార్తా ప్రభ ప్రతినిధి):–** మండల పరిధిలో ఆరు నీటి సంఘాలకు ఈ నెల 14న ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఇబ్రహీంపట్నం తహసీల్దార్ వై.వెంకటేశ్వర్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. త్రిలోచనాపురం నీటి సంఘం పరిధిలో ఉన్న చిలుకూరు, కాచవరం, కేతనకొండ, జమీ మాచవరం, త్రిలోచనాపురం, జూపూడి, ఇబ్రహీంపట్నం గ్రామాల 12 టీసీలకు 1567 ఓట్లు ఉండగా మూలపాడు జడ్పీ హైస్కూల్ లో, కవులూరు నీటి సంఘం పరిధిలో కొండపల్లికి ఉన్న నాలుగు టీసీలకు 135 ఓట్లు ఉండగా కవులూరు జడ్పీ హైస్కూల్ లో, రాయనపాడు సప్లై చానల్ పరిధిలోని ఈలప్రోలు, గుంటుపల్లి గ్రామాల ఒక టీసీకి 402 ఓట్లు ఉండగా రాయనపాడు పాత పంచాయతీ కార్యాలయంలో, ఈలప్రోలు గోవిందప్ప ట్యాంకు నీటి సంఘం పరిధిలోని ఈలప్రోలు గ్రామ ఆరు టీసీలకు 747 ఓట్లు ఉండగా గుంటుపల్లి జడ్పీ హైస్కూల్ లో, జమీనవే పోతవరం పెద్ద ట్యాంకు పరిధిలోని జమీనవే పోతవరం లో ఆరు టీసీలకు 72 ఓట్లు ఉండగా కేతనకొండ ఎంపీపీ స్కూల్ లో, త్రిలోచనాపురం ఎర్ర ట్యాంకు నీటి సంఘం పరిధిలో త్రిలోచనాపురం ఆరు టీసీలకు 159 ఓట్లు ఉండగా త్రిలోచనాపురం ఏపీ ఎంపీ స్కూల్ లో ఎన్నికలు జరుగుతాయన్నారు. ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించి అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, టీసీలకు సభ్యులను ఎన్నుకోనున్నట్లు చెప్పారు. నీటి సంఘం ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తహసీల్దార్ వివరించారు.

# మానవుడిగా సంచరించిన మహనీయుడు ఏసుక్రీస్తు

## సెమీ క్రిస్మస్ వేడుకల్లో జంపాల సీతారామయ్య

**ఇబ్రహీంపట్నం డిసెంబర్ 11(వార్తా ప్రభ ప్రతినిధి):–** మానవుడిగా సంచరించిన మహనీయుడు యేసుక్రీస్తు అని అన్నారు



తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య.ఇబ్రహీంపట్నం ఎస్సీ కమ్యూనిటీ హాల్ లో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జంపాల హాజరయ్యారు.క్రైస్తవ సోదర సోదరీమణులకు సెమీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల, మత వర్ణ విభేదం లేకుండా సేవా భావంతో మెలగడమే క్రైస్తవమని ఆ దిశగా ప్రతి ఒక్కరు సేవా భావంతో మెలిగి తోటివారికి సాయం చేయాలని అన్నారు. మహనీయుడు మానవునిగా సంచరించిన చరిత్ర క్రీస్తుదని అంతటి మహానుభావుడు కాబట్టి కాలాన్ని కూడా క్రీస్తుపూర్వం క్రీస్తుశకం అని విభజించబడి క్రీస్తు మూలంగా రెండు శఖాలుగా చరిత్రలో నిలిచి పోయిన విషయం గుర్తు చేసారు.ఈ కార్యక్రమంలో మోషే బేతస్థ సేవా మందిరం పాస్టర్ మోషే సాల్మన్, కొండపల్లి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి చెన్నుబోయన చిట్టిబాబు, మున్సిపాలిటీ టిడిపి అధ్యక్షులు చుట్టుకుదురు శ్రీనివాసరావు,మండల పార్టీ అధ్యక్షులు రామినేని రాజశేఖర్,కౌన్సిలర్ పులి అరుణ కుమారి, చనుమోలు నారాయణ,చుట్టుకుదురు వాసు, టిడిపి నాయకులు ఫణి,పులి దాసు, ఎస్సీ సెల్ అధ్యక్షులు కొత్తపల్లి ప్రకాష్,మేడ శ్రీను మైలా సైదులు మరియు స్థానిక పార్టీ నేతలు, క్రిస్టియన్ సోదరీ సోదరీమణులు పాల్గొన్నారు.

# గోపి అనే యువకుడి దారుణ హత్య

## కొల్లూరు గోపి అనే యువకుడిని అతి దారుణంగా నరికి చంపిన గుర్తు తెలియని వ్యక్తులు



**కలువాయి డిసెంబర్ 11 (వార్తాప్రభ)** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కలువాయి మండలం పర్ల కొండ గ్రామంలో 27 ఏళ్ళ యువకుడిని అతి దారుణంగా నరికి చంపిన సంఘటన చోటు చేసుకుంది. హత్యకు గురైన యువకుడి కుటుంబ సభ్యుల కథనం మేరకు పల్లకొండ గ్రామానికి చెందిన కొల్లూరు గోపి (27) ఉదయం ఇంటివద్ద నుండి ఎరువులు తీసుకుని పొలం లోకి వెళ్ళి ఇంటికి తిరిగి రాకపోవడం తో తమ కుటుంబ సభ్యులు ప్రక్క పొలంలో ఉన్న బంధువులకు ఫోన్ చేయగా వారు అక్కడికి వెళ్లె సరికి



ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు గోపి అనే వ్యక్తి ని నరికి చంపివుండడం చూసి వారి కుటుంబ సభ్యులకు తెలిపారు. విషయం తెలియడంతో అక్కడికి వెళ్లేసరికి విగతజీవిగా పడి ఉన్న తమ కుమారుడుని చూసి కన్నీరు మున్నీరుగా విలపించారు. ఈ సంఘటన విషయమై కలువాయి పోలీసులకు సమాచారం ఇవ్వగ ఎస్సై సుమన్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు తెలిపారు.

# "సీఎం కప్ మండల స్థాయి క్రీడలను ప్రారంభించిన" ఎంపీడీవో శంకరయ్య, తహశీల్దార్ శేషగిరిరావు





**అడ్డగూడూరు: డిసెంబరు 11 (వార్తా ప్రభ ప్రతినిధి)**యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో బుధవారం సీఎం కప్ 2024 మండల స్థాయి క్రీడలను అడ్డగూడూరు ఎంపీడీవో శంకరయ్య, తహశీల్దార్ శేషగిరిరావులు రిబ్బన కట్ చేసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులతో కలిసి వాలీబాల్, కబడ్డీ ఆడారు. అనంతరం ఎంపీడీవో శంకరయ్య మాట్లాడుతూ క్రీడలు ఆడడంవల్ల మానసిక ఉల్లాసంతో పాటు శరీర దృఢత్వానన్ని పెంపొందిస్తాయన్నారు. క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా, రాష్ట్ర స్థాయిలో పథకాలు సాధించి అడ్డగూడూరు మండలానికి మంచి పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో అడ్డగూడూరు ఎంపీ ఓ ప్రేమలత, హై స్కూల్ ఇంచార్జ్ ప్రిన్సిపాల్, పి ఈ టి, ఉపాధ్యాయులు,గ్రామపంచాయతీ కార్యదర్శులు , క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రీమ్ ఫర్ గుడ్ సొసైటీ సేవలు అభినందనీయం

## ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో "అల్పాహార" స్కీం ప్రారంభించిన ఎమ్మెల్యే



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 11 (వార్తాప్రభ):**మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్ కాలనీ లో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థుల కు డ్రీం ఫర్ గుడ్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచితంగా ప్రతి పని దినాల్లో ఉదయం పూట అల్పాహారం ( బ్రేక్ ఫాస్ట్ ) అందించే కార్యక్రమాన్ని ప్రారంభించిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు, చిన్న పిల్లలకు ఈ రకంగా అల్పాహారం పెట్టడానికి డ్రీం ఫర్ గుడ్ సొసైటీ వారు ముందుకు రావడం చాలా అభిందనీయమన్నారు. పిల్లలు ఉదయం పూట ఇంటిదగ్గర తినకుండా రావడంతో ఆకలితో స్కూలుకి వచ్చి ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు సరిగ్గా వినకుండా చాలా ఇబ్బంది పడుతుంటారని,అంతే కాకుండా సరైన పోషకాలు అందకుండా అర్ధాకలితో అలమటిస్తుంటారని,ఇటువంటి వారికీ ఇది ఎంతో ఉపయోగం కలుగుతుందని అన్నారు.ఈ అవకాశాన్ని విద్యార్థులు చక్కగా ఉపయోగించుకోవాలని అన్నారు.మానవతా దృక్పథంతో ఆల్పారం అందించడానికి ముందుకు రావడం గొప్ప విషయం అని,డ్రీం ఫర్ గుడ్ సొసైటీ వారిని పీఏసీ చైర్మన్ గాంధీ ప్రత్యేకంగా అభినందించడం జరిగినది.ఈ కార్యక్రమం లో ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,డ్రీం ఫర్ గుడ్ సొసైటీ వ్యవస్థాపకురాలు చావా అరుణ,సభ్యులు కళ్యాణి,పద్మావతి,విజయలక్ష్మి,ఏఐజీ డాక్టర్స్ కళ్యాణ్,రోహిత్,తో పాటు కాలనీ వాసులు బ్రిక్ శ్రీను,గుమ్మడి శ్రీను,సాంబయ్య,పితాని శ్రీనివాస్,ప్రభాకర్,పూర్ణ, గొర్రెపాటి వివేక్ మరియు ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి.....హుస్సేనమ్మ

## చిరమణ పిహెచ్సి తనిఖీ చేసిన జిల్లా మలేరియా అధికాణి



**అనుమసముద్రంపేట డిసెంబర్ 11 (వార్తాప్రభ)** ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా మలేరియా అధికారిని హెచ్ హుస్సేనమ్మ తెలిపారు బుధవారం ఏఎస్ పేట మండలంలోని చిరమన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పీహెచ్సీలోని ల్యాబ్ ను పరిశీలించారు రోగులకు చేసే పరీక్షలు అడిగి తెలుసుకున్నారు అనంతరంహసనాపురం గ్రామం లో హౌస్ టూ హౌస్ లార్వా ఫీవర్ సర్వేను పరిశీలించారు అలాగే ఇళ్లలో ఉన్న మురికినీటి గుంటలను పరిశీలించి పలు సూచనలు అందజేశారు.ఈ కార్యక్రమంలో చిరమణ పి హెచ్ సి వైద్యాధికారిని డాక్టర్ బి జ్యోతి రాణి ఎస్ యు ఓ షేక్ ఖాదర్ బాషా ఎం పి హెచ్ పి ఓ షేక్. షఫీ ఏఎన్ఎం ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏపిహెచ్ఎంఈఎల్ ఫెడరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ లోగో ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే వసంత




**ఇబ్రహీంపట్నం డిసెంబర్ 11(వార్తా ప్రభ ప్రతినిధి):–** ఏపిహెచ్ఎంఈఎల్ ఫెడరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ నూతన లోగో ని మైలవరం నియోజకవర్గం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ బుధవారం నాడు ఆవిష్కరించారు. టి ఎన్ టి యూనియన్ గౌరవ అధ్యక్షులు టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అండ్ జోన్ 3 ఇంచార్జ్ రెంటపల్లి శ్యామ్ ఎమ్మెల్యే టి ఎన్ టి యు సి కి అనుబంధంగా నూతన యూనియన్ పనిచేస్తుందని తెలిపారు. ఏ పి హెచ్ ఎం ఈ ఎల్ ఫెడరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు పల్లా వెంకటేశ్వరరావు, కోశాధికారి ఎన్ వి డి ప్రసాద్, సెక్రటరీ 2 పి ప్రసాదరావు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. యూనియన్ సభ్యుల విజ్ఞప్తి మేరకు స్పందించిన వసంత కృష్ణ ప్రసాద్ కంపెనీలో సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని, కార్మికులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

# మడపల్లిలో పొలంపిలుస్తోంది కార్యక్రమం



**చేజర్ల డిసెంబరు 11 (వార్తాప్రభ)** పొలం పిలుస్తోంది కార్యక్రమం మడపల్లిలో నిర్వహించడం జరిగింది.వరి పంట యాజమాన్య పద్ధతులు మండల వ్యవసాయ అధికారి వివరించారు.అలాగే మండలం లో రైతులు పంటల బీమా కట్టుకోవాలని తెలిపారు. వరి కి 31.12.2024 , మినుము పెసర పచ్చి శనగ పంటలకు 15.12.2024 ఆఖరి తేది కనుక రైతులు గడువు తేది లోపు కామన్ సర్వీస్ సెంటర్లు వద్ద నమోదు చేసుకోవాలని చెప్పారు.

# నిబంధనలు పాటిస్తూ అభ్యర్థులు గ్రూప్-2 పరీక్షలకు హాజరు కావాలి

**కామారెడ్డి, డిసెంబర్ 11(వార్తా ప్రభ ప్రతినిధి)**తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్దేశించిన నిబంధనలను పాటిస్తూ అభ్యర్థులు ప్రశాంతంగా గ్రూప్–2 పరీక్షలకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 15 మరియు 16 న ఉదయం 10 గంటల నుంచి 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి 5.30 వరకు రెండు సెషన్లు గ్రూప్ 2 పరీక్షలు జరుగుతాయని, అభ్యర్థులకు అవసరమైన మేర పరీక్షా కేంద్రాలను సిద్ధం చేశామని, డిసెంబర్ 9 నుంచి అభ్యర్థులు తమ హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.కామారెడ్డి పట్టణంలో 19 కేంద్రాల్లో 8085 మంది అభ్యర్థులు గ్రూప్ 2 పరీక్షలకు హాజరుకానున్నారని తెలిపారు.పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులను ఉదయం సెషన్ లో 8.30 నుంచి, మధ్యాహ్నం సెషన్ లో 1.30 నుంచి అనుమతించడం జరుగుతుందని, పరీక్ష కేంద్రాల గేటు ఉదయం 9.30 గంటలకు, మధ్యాహ్నం 2.30 గంటలకు మూసి వేస్తామని, దీని తర్వాత పరీక్ష కేంద్రాలకు ఎవరిని అనుమతించడం జరగదని, అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ కోరారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు తమ వెంట బ్లూ/బ్లాక్ పాయింట్ పెన్నులు, ఫోటోతో కూడిన హాల్ టికెట్, ప్రభుత్వం చేజారి చేసిన ఒరిజినల్ ఫోటోతో కూడిన ఐడెంటిటీ ప్రూఫ్ తీసుకుని రావాలని అన్నారు.

# 9గంటల వరకే అనుమతి .

## 14 న నీటి వినియోగదారుల సంఘ ఎన్నికలు



**చల్లపల్లి: అవనిగడ్డ డిసెంబర్ 11(వార్తాప్రభ ప్రతినిధి)**ఈనెల 14న జరిగే నీటి వినియోగదారుల సంఘ ఎన్నికలలో ఉదయం 9 గంటల వరకే ఓటుకు అర్హత వున్న రైతులను పోలింగ్ కేంద్రాలలోనికి అనుమతిస్తారని చల్లపల్లి తహశీల్దార్ డి. వనజాక్షి తెలియజేశారు . 192 లక్ష్మీపురం నీటి వినియోగదారుల సంఘం ఎన్నికలు లక్ష్మీపురంలోని ప్రాథమికోన్నత పాఠశాల నందు , 194 మంగళాపురం నీటి వినియోగదారుల సంఘం ఎన్నికలుమంగళాపురం హైస్కూల్ నందు, 191 పక్కలగడ్డ నీటి వినియోగదారుల సంఘం ఎన్నికలు వక్కలగడ్డ హైస్కూల్ నందు జరుగుతాయని ఆమె వివరించారు. 14వ తేదీ ఉదయం 8 గంటలకల్లా ఓటును వినియోగించుకోవడానికి పోలింగ్ కేంద్రాల వద్దకు రావాలని ఆమె సూచించారు. 9 గంటల వరకే అనుమతిస్తామని ఆమె వివరించారు. 9 గంటలు దాటితే ఓటర్ను పోలింగ్ కేంద్రాల్లోకి అనుమతించరని ఆమె పేర్కొంటూ ఓటు హక్కు ఉన్న రైతులు పట్టాదారు పాస్ పుస్తకం, లేదా గ్రామ రెవెన్యూ అధికారి జారీచేసిన ఏదైనా గుర్తింపు పత్రం లతోపాటు ఆధార్ కార్డు గాని, పాన్ కార్డు గాని, డ్రైవింగ్ లైసెన్స్ గాని తప్పనిసరిగా తీసుకురావాలని ఆమె తెలియజేశారు. ఓటు హక్కు వినియోగించుకునే వారు సంబంధిత టిసి ఓటర్ జాబితాలో పేరు నమోదయి ఉండాలని ఆమె వివరించారు.

## సమాచార హక్కు చట్టం కమీషనర్లను నియమించాలని మినిస్టర్ కొండా సురేఖ కు వినతి



**హైదరాబాద్: డిసెంబరు 11 (వార్తా ప్రభ ప్రతినిధి)**హైదరాబాద్ లో తెలంగాణ అటవీ,పర్యావరణ మరియు దేవాదాయ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ గారిని సచివాలయం లోని ఆమె కార్యాలయంలో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు చంటి ముదిరాజ్ మరియు జాతీయ,రాష్ట్ర కమిటీ సభ్యులు సమాచార హక్కు చట్టం – 2005 కమిషనర్లను నియమించాలని బుదవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొండా సురేఖ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం సెక్షన్ 3 ప్రకారం దేశ పౌరులందరూ సమాచారం పొందే హక్కు ఉందన్నారు. అలాగే అతి తొందరలోనే ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి ఆర్టిఐ కమిషనర్లను నియమించేందుకు కృషి చేస్తా అన్నారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు చంటి ముదిరాజ్ మాట్లాడుతూ సెక్షన్ 6(1) ప్రకారం సమాచారం కోసం వివిధ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోగా, 30రోజుల్లోగా ఇవ్వ వలసిన సమాచారాన్ని కొన్ని నెలలు గడిచినా ఇవ్వడం లేదని ఆయన అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూర స్రవంతి మాట్లాడుతూ సెక్షన్ 19(1) ప్రకారం మొదటి అప్పీల్ సమాచారం ఇవ్వట్లేదనీ, అలాగే సెక్షన్ 19(3) ప్రకారం రెండవ అప్పీల్ చేస్తే స్టేట్ కమిషన్ ఆఫీస్ లో కమిషనర్లు లేక వేల దరఖాస్తులు పరిష్కారం కావడం లేదని అన్నారు. ప్రభుత్వం వెంటనే ఆర్టీఐ కమిషనర్లను నియమించాలని, సమాచార హక్కు చట్టాన్ని నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల మహేష్ గౌడ్,రాష్ట్ర మహిళా కార్యనిర్వాహక అధ్యక్షురాలు జి.ప్రియ రెడ్డి,గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి వింజమూరి గణేష్,బండారి రాజు తదితరులు పాల్గొన్నారు.

## తైవాన్‌ను చుట్టుముడుతున్న చైనా బలగాలు..

తైవాన్ ద్వీపం చుట్టుపక్కల సముద్ర జలాల్లో చైనా దూకుడు పెరిగింది. మూడు దశాబ్దాల్లో ఎన్నడూ లేని స్థాయిలో డ్రాగన్ తన బలగాలను తైవాన్ చుట్టుపక్కల మోహరించింది. దీంతో తైవాన్ జలసంధిలో సైనిక కార్యకలాపాలు పెరిగాయి. తాజాగా చైనా తన మోహరింపులపై బుధవారం స్పందించింది. తమ సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడానికి అవసరమైన చర్యలు తీసు కొంటామని చెప్పింది. వేర్పాటువాద కార్యకలాపా లను ఏమాత్రం సహించమని పేర్కొంది. చైనాలోని తైవాన్ అఫైర్స్ ఆఫీస్ విభాగం ప్రతినిధి ఝుఫెంగ్లియాన్ మాట్లాడుతూ "తైవాన్ వేర్పాటు వాదులు బాహ్యశక్తులతో కుమ్మక్కయ్యే చర్యలపై బీజింగ్ అత్యంత అప్రమత్తంగా ఉంది. మా దృష్టిలోకి రానిది ఏదీ జరగనీయం. దేశ సార్వభౌమత్వాన్ని కాపాడటానికి, తైవాన్ జలసంధిలో సుస్థిరత నెలకొల్పడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకొంటాం" అన్నారు. మరోవైపు ఈ మోహరింపులు ఎందుకోసమనే అంశంపై పీఎల్ఏ ఎటువంటి ప్రకటన చేయ లేదు. ఇటీవల తైవాన్ అధ్యక్షుడు లాయ్ చింగ్ తె అమెరికాకు చెందిన హవాయి, గువామ్‌లో పర్యటించారు. ఈ చర్యలు బీజింగ్‌కు తీవ్ర ఆగ్రహం కలిగించాయి. ఈనేపథ్యంలో తైవాన్ చుట్టుపక్కల భారీగా సైనిక మోహరింపులు మొదలుపెట్టింది. దీనిపై తైవాన్ సీనియర్ అధికారి ఒకరు ఆంగ్లవార్తా సంస్థతో మాట్లాడుతూ.. అమెరికాలో కొత్తగా బాధ్యతలు స్వీకరించనున్న కార్యవర్గానికి ఓ రాజకీయ సందేశం పంపడం కోసం బీజింగ్ ఇలా చేస్తోందని అభిప్రాయపడ్డారు. దాదాపు 70 రోజులపాటు చైనా సైన్యం ప్లానింగ్ చేసి ఆ మేరకు తాజాగా మోహరింపులు చేపట్టిందని తైవాన్ మిలిటరీ అంచనా వేసింది. ఇప్పటికే తైవాన్ అధ్యక్షుడు లాయ్ ప్రభుత్వం తమ దేశంపై బీజింగ్ సార్వభౌమ హక్కులను కొట్టిపారేసింది. తైవాన్ రక్షణ మంత్రిత్వశాఖ స్పందిస్తూ.. గత మూడు దశాబ్దాల్లో ఎన్నడూ లేని స్థాయిలో బీజింగ్ తన నౌకాదళాన్ని మోహరించిందని వెల్లడించింది. గతంలో చైనా చేసిన యుద్ధ విన్యాసాల కంటే ఇది తీవ్రమైన ముప్పుగా మారిందని పేర్కొంది.



## సిపిఎం పశ్చిమ నగర నూతన కమిటీ నియామకం కార్యదర్శిగా బోయి సత్యబాబు




**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పశ్చిమ నగర నూతన కమిటీ నియామకం జరిగింది. నూతన కమిటీ పశ్చిమ కార్యదర్శిగా బోయి సత్యబాబు తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈనెల 10వ తేదీన జరిగిన సిపిఎం పశ్చిమ నగర 23వ మహాసభ జరిగింది. ఈ సందర్భంగా బుధవారం కొత్తపేట మోటూరు హనుమంతరావు శ్రామిక భవన్లో జరిగిన మీడియా సమావేశంలో 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు నూతన కమిటీ వివరాలను వివరించారు. సిపిఎం పశ్చిమ నగర కార్యదర్శిగా బోయి సత్యబాబు, కార్యదర్శి వర్గ సభ్యులుగా గాదె ఆదిలక్ష్మి, కె. సూరిబాబు, ఇ.వి. నారాయణలు ఎన్నికయ్యారు. వీరితో పాటు మరో తొమ్మిదిమంది పశ్చిమ నగర కమిటీ సభ్యులుగా జి. వెంకట్రావు (చౌదరి), ఎస్.కె. కరీముల్లా, వి. సాంబులు, పి. రాజు, కోరాడ వెంకటరత్నం, ఎం. కొండా రెడ్డి. ఎం.డి మస్తాన్, సి. హెచ్, సుబ్బారావు, ఎస్. సుబ్బారెడ్డిలు నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పశ్చిమ నగర కార్యదర్శి బోయి సత్యబాబు మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు చేయాల్సి వుందన్నారు. కొండ ప్రాంత నివాసితుల ఇళ్ళకు పట్టాలు ఇవ్వాలని, కొండ ప్రాంతాలలో రిటైనింగ్ వాల్స్ నిర్మాణానికి రూ.100 కోట్లు కేటాయించాలని కోరారు. అలాగే ఇటీవల సంభవించిన బుడమేరు వరద ముంపు నివారణకు రూ.100 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. చాలాకాలంగా నిర్మాణం చేసిన టిడ్కో ఇళ్ళను ఇవ్వాలని, నూతన ప్రభుత్వం రెండు సెంట్ల స్థలం ఇస్తామన్న హామీని నిలబెట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు. విద్యాధరపురం లేబర్ కాలనీ స్థలంలో వైసిపి కార్యాలయం కోసం నిర్మిస్తున్న స్థలంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల అందుబాటులోకి తేవాలని కోరారు. తూతూ మంత్రంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సచివాలయ స్థాయిలో నిర్మిస్తే చాలా సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. ఈ మీడియా సమావేశంలో బోయి సత్యబాబు, ఇ.వి. నారాయణ, కె. సూరిబాబు, ఎస్.డి. కరీముల్లా, జి. వెంకట్రావు పాల్గొన్నారు.



## స్కిల్స్ వర్సిటీలో నాస్కామ్ భాగస్వామి కావాలి- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**హైదరాబాద్: డిసెంబరు 11 (వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీలో నాస్కామ్ భాగస్వామి కావాలని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. బుధవారం నాడు సచివాలయంలో తనను కలిసిన నాస్కామ్ అధ్యక్షుడు రాజేశ్ నంబియార్ తో ఆయన పలు అంశాలపై చర్చించారు. కృత్రిమ మేథ వేగంగా విస్తరిస్తున్న తరుణంలో ఐటీ ఉద్యోగులకు, ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లకు శిక్షణ ఇవ్వడంలో నాస్కామ్ కీలక పాత్ర పోషించాలని ఆయన అభిలషించారు. హైదరాబాద్ జిసిసి ల గమ్యస్థానంగా మారిందని, కొత్త సంస్థలు ఇక్కడ అడుగుపెట్టేందుకు నాస్కామ్ తన పలుకుబడిని ఉపయోగించాలని కోరారు. రానున్న కొద్ది సంవత్సరాల్లో తెలంగాణా ఐటీ రంగంలో దేశంలోనే అగ్రగామిగా వృద్ధి చెందుతుందని శ్రీధర్ బాబు వెల్లడించారు. సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎక్కడా లేని విధంగా ప్రపంచస్థాయి ఎకోసిస్టంను నెలకొల్పామని ఆయన తెలిపారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ఐటీ సలహాదారు సాయికృష్ణ, నాస్కామ్ ప్రతినిధులు శ్రీకాంత్ శ్రీనివాసన్, ప్రవీణ్, ప్రభుత్వ ఐటీ వ్యూహకర్త శ్రీకాంత్ లు పాల్గొన్నారు.

# పకడ్బందీగా ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలన

■ ఐదు వందల మందికి ఒక సర్వేయర్ ■ 31వ తేదీ నాటికి పరిశీలన పూర్తి చేయాలి ■ సామాజిక సర్వేకు తుదిగడువు 13వ తేదీ ■ 14వ తేదీన సంక్షేమ హాస్టల్ విద్యార్థులతో సహపంక్తి భోజనం ■ 15,16 తేదీల్లో జరిగే గ్రూప్ -2 పరీక్షలకు విస్తృత ఏర్పాట్లు ■ కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ లో రెవెన్యూ ,హౌసింగ్. సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్: డిసెంబరు 11 (వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన దరఖాస్తుల పరిశీలనను పకడ్బందీగా చేపట్టాలని రెవెన్యూ ,హౌసింగ్. సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్ లను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన , గ్రూప్ -2 పరీక్షల నిర్వహణ, మెస్ ఛార్జీలపెంపు, సామాజిక సర్వే తదితర అంశాలపై బుధవారం సచివాలయం నుంచి ముఖ్యమంత్రి సలహా దారులు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ " ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రజా పాలనలో వచ్చిన 80 లక్షల దరఖాస్తుల పరిశీలనను ఈనెల 31వతేదీ లోగా పూర్తిచేయాలి. పరిశీలన చేసిన సర్వే వివరాలను మొబైల్ యాప్‌లో నమోదు చేయాలి, ప్రతి ఐదు వందల మందికి ఒక ఉద్యోగి ( సర్వేయర్) ను నియమించుకోవాలి. సర్వే లో ఇందిరమ్మ కమిటీ సభ్యులను కూడా భాగస్వామ్యం చేయాలి, రాష్ట్రంలో ఎక్కడైనా ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు కాక పోతే వెంటనే ఏర్పాటు చేసుకోవాలి, ఏ గ్రామంలో సర్వే నిర్వహిస్తారో ఆ ముందు రోజు రాత్రి గ్రామంలో చాటింపు చేయాలి. అంతేగాక స్థానిక పరిస్థితులను బట్టి కలెక్టర్‌లు ప్రణాళికలు రూపొందించుకోవాలి, ఏ ఒక్క దరఖాస్తును విడిచిపెట్టకుండా చిన్న చిన్న పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా పకడ్బందీగా సర్వే నిర్వహించాలి, సర్వే వివరాలపై ప్రతి రోజు కలెక్టర్ లు సమీక్షించాలి, ప్రతి జిల్లా కేంద్రంలో ఫిర్యాదులు, సలహాలకోసం టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసుకోవాలి, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఓ నిరంతర ప్రక్రియ ఈ ఏడాది 4.5 లక్షల ఇండ్లను నిర్మించబోతున్నాం "కలెక్టర్ లకు మంత్రి సూచించారు. గత ప్రభుత్వం పది సంవత్సరాలలో ప్రభుత్వ వసతి గృహాలలో చదువుకొనే విద్యార్థుల మెస్ ఛార్జీలను ఒక్కసారి కూడాపెంచలేదు. మా ప్రభుత్వం ఏడాది లోపే 40 శాతం మెస్ ఛార్జీలు పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం వల్ల 7.65 లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం కలిగింది. కలెక్టర్లు తరచూ హాస్టళ్లను తనిఖీ చేసి విద్యార్థులకు అందించే సరుకుల క్వాలిటీ, క్వాంటిటీపై ప్రధానంగా దృష్టి సారించాలి. ఈనెల 14వ తేదీన మంత్రులు , ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ,పార్లమెంటు సభ్యులు



స్థానికంగా ఉన్న సంక్షేమ హాస్టళ్లను సందర్శించి అక్కడే విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేస్తాం. ఈకార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పాల్గొనాలి. **సామాజిక సర్వే** రాష్ట్రంలో 1కోటీ 16 లక్షల కుటుంబాలకు గాను 1కోటీ 12 లక్షల కుటుంబాల సామాజిక సర్వే (99.09 శాతం) పూర్తిచేయడం జరిగింది. ఇందుకు కృషి చేసిన అధికారులకు ముఖ్యమంత్రి తరపున, రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రత్యేక అభినందనలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈనెల 13వ తేదీ సామాజిక సర్వేకు తుదిగడువు. ఆ తర్వాత ప్రజా పాలన సేవా కేంద్రాలలో కూడా కుటుంబ సర్వే వివరాలను నమోదు చేసుకోవచ్చు. ఈనెల 15, 16 తేదీలలో జరిగే గ్రూప్–2 పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

## బీసీలకు ఇచ్చిన హామీలను విస్మరిస్తే ఊరుకునే ప్రసక్తే లేదు

■ ఎంబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏమైంది ? ■ వడ్డెర సంఘం నాయకుల సమావేశంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ■ ప్రతి రోజు రాష్ట్రంలో ఏదో ఒక చోట ఫుడ్ పాయిజన్ తో విద్యార్థులు ఆసుపత్రుల పాలవ్వడంతో, సంక్షేమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రుల్లో వారి పిల్లల క్షేమం పట్ల భయాందోళన నెలకొంది ■ పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించకపోవడం ప్రభుత్వ చేతగానితనానికి నిదర్శనం ■ సారంగాపూర్ కస్తూర్బా

**పాఠశాల ఘటనపై ఆవేదన వ్యక్తం చేసిన ఎమ్మెల్సీ కవిత**



**హైదరాబాద్ డిసెంబరు 11 (వార్తా ప్రభ ప్రతినిధి)**: కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన హామీలను విస్మరిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తేల్చిచెప్పారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ తో పాటు ఎన్నికల మ్యానిఫెస్టోలో చేర్చిన ఇతర హామీలను అమలను త్వరగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యంగా ఎంబీసీల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని సూచించారు.తెలంగాణ వడ్డెర సంఘం నాయకులు బుధవారం నాడు ఎమ్మెల్సీ కవితను తన నివాసంలో కలిశారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు పెంపుపై బీసీ డెడికేటెడ్ కమిషన్ కు తెలంగాణ జాగృతి సంస్థ తరపున నివేదిక సమర్పించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి ఏడాది గడిచినా ఎంబీసీల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు, ప్రతి జిల్లా కేంద్రంలో రూ. 50 కోట్లతో బీసీ ఐక్యత భవనాలను నిర్మిస్తామని ఇచ్చిన హామీల అమలు కనీస చర్య తీసుకోలేదని ఎండగట్టారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని, దాన్ని అమలు చేయడంలో తాత్సారం చేయవద్దని సూచించారు. కులవృత్తుల వారికి ఈ ప్రభుత్వం కనీస మద్దతునివ్వడం లేదని విమర్శించారు.

**సారంగాపూర్ కస్తూర్బా పాఠశాల ఘటనపై ఆవేదన వ్యక్తం చేసిన ఎమ్మెల్సీ**జగిత్యాల జిల్లా సారంగాపూర్ కస్తూర్బా బాలికల పాఠశాలలో ఆరుగురు విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారనే వార్త ఆందోళన కలిగించిందని బిఆర్ఎస్ ఎమ్మెల్యే కల్వకుంట్ల కవిత తెలిపారు. ప్రతి రోజు రాష్ట్రంలో ఏదో ఒక చోట ఫుడ్ పాయిజన్ తో విద్యార్థులు ఆసుపత్రుల పాలవ్వడంతో, సంక్షేమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రుల్లో వారి పిల్లల క్షేమం పట్ల భయాందోళన నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించకపోవడం ప్రభుత్వ చేతగానితనానికి నిదర్శనంగా మారిందని విమర్శించారు. విద్యా శాఖ మంత్రిగా ఉన్న సీఎం రేవంత్ రెడ్డి, ఏడాది కాలంలో ఒక్కసారి కూడా సంక్షేమ పాఠశాలలకు వెళ్లి అక్కడి పరిస్థితులను, విద్యార్థుల సమస్యలను తెలుసుకోలేదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే సంక్షేమ పాఠశాలలను సందర్శించాలి. వాటి పరిస్థితులపై సమీక్ష చేసి ఇలాంటి పరిస్థితుల్లో పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలి...

### కార్పొరేటర్ రోజా దేవి రంగారావు



**కూకట్ పల్లి డిసెంబర్ 11(వార్తాప్రభ):** చౌడేశ్వరి మాత అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు అన్నారు. శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్లోని బాగ్ అమీర్ లో అంకుర్ హాస్పిటల్ వెనుక యాదవ సంఘం ఆధ్వర్యంలో చౌడేశ్వరి మాత విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో భక్తులతో కలిసి పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పాల్గొన్నారు.

## శ్రీ చౌడేశ్వరి మాత (మహా దేవి) విగ్రహ ప్రతీష్టా మహోత్సవానికి హాజరైన డా. సత్యం శ్రీరంగం.

**కూకట్ పల్లి,డిసెంబర్ 11(వార్తాప్రభ):**కూకట్ పల్లి నియోజకవర్గం బాగ్అమీర్ లోని దేవాలయ కమిటీ ఆహ్వానం మేరకు యాదవుల కుల దైవం శ్రీ చౌడేశ్వరి మాత (మహా దేవి) విగ్రహ ప్రతీష్టా మహోత్సవానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఆపదల నుండి ఆదుకునే మాహాదేవి అనుగ్రహంతో ప్రజలంతా సుఖసంతోషాలతో విరాజిల్లాలని అన్నారు. ఆధ్యాత్మిక భావాలు, దైవ చింతన సమాజంలో శాంతికి దోహదం చేస్తాయని, ప్రతి ఒక్కరు భక్తి భావాలను అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, సోషల్ మీడియా కన్వీనర్ శేఖర్ గజానంద్ మరియు ఆలయ కమిటీ సభ్యులు, యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడిని విమర్శించే స్థాయి వారికి లేదు - మళ్ళ, సుంకర వెల్లడి



**కాకినాడ,డిసెంబర్ 11 (వార్తాప్రభ) :** మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డిని విమర్శించే స్థాయి తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరుకు లేదని వైసీపీ నగర యువత అధ్యక్షుడు మళ్ళ కిషోర్, వైసీపీ నాయకుడు సుంకర విద్యాసాగర్ తెలిపారు. బుధవారం వైసీపీ కార్యాలయంలో పత్రికా సమావేశంలో పై వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ నాయకుడు మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డిని మల్లిపూడి వీరు, తుమ్మల రమేష్ కలిసి స్థాయికి మించి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ నగర అధ్యక్షులుగా చాలామంది గతంలో పనిచేశారని వారెవరూ నగరంలో ఎవరికి ఇబ్బందులు లేకుండా చేశారని, ప్రస్తుత వీరు నగర అధ్యక్షుడైన తర్వాత ఆయన ప్రవర్తన అందరికీ అభ్యంతరకరంగా ఉందన్నారు. అతని తీరు మార్చుకోకపోతే తీవ్ర ఇబ్బందులకు గురవుతారని హెచ్చరించారు. ద్వారంపూడిపై వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని మా నాయకుడు పదవి చేసిన కాలంలో అనేక మంది కార్యకర్తలకు మేలు చేసిన విషయం టీడీపీలో ఉన్న నాయకులు, కార్యకర్తలకు తెలుసని, కావాలంటే రుజువు చేస్తామని అన్నారు. అలాగే తెలుగుదేశం పార్టీలో ఉన్న తుమ్మల రమేష్ అనే వ్యక్తి పర్వోవ పేట పరిసర ప్రాంతాల్లో అనేక భూకబ్జాలకు పాల్పడ్డాడని, కావాలంటే తమ దగ్గర రుజువులు ఉన్నాయని తమ దగ్గర ఉన్న ఆధారాలను పత్రికా విలేకరులకు చూపించారు. ఎప్పటికైనా వీరు తీరు మార్చుకుని తమ నాయకుడిపై వ్యక్తిగత విమర్శలు మానుకోవాలని లేదంటే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని మళ్ళ కిషోర్, సుంకర విద్యాసాగర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో వైసీపీ నాయకులు రోకళ్ల సత్య, అజ్జు, చెక్క చక్రవర్తి, పంతాల బ్రహ్మానందం తదితరులు ఉన్నారు

## బొమ్ములూరు గ్రామ సర్పంచ్ కాటూరి విజయభాస్కర్ ను పరామర్శించిన యార్లగడ్డ



**హనుమాన్ జంక్షన్,డిసెంబర్ 11 (వార్తాప్రభ) :** గన్నవరం నియోజకవర్గం బాపులపాడు మండలం బొమ్ములూరు గ్రామ సర్పంచ్ కాటూరు విజయభాస్కర్ కు మాతృవియోగం కలిగింది. విషయం తెలుసుకున్న గన్నవరం ఎమ్మెల్యే, అసెంబ్లీ విప్ యార్లగడ్డ వెంకట్రావ్ సర్పంచ్ నివాసానికి చేరుకుని కాటూరు విజయభాస్కర్ మాతృమూర్తి కాటూరు జయప్రద భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. కాటూరు జయప్రద ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ వారి కుటుంబానికి తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

## టిడిపి సీనియర్ నాయకులు ధనయ్యకు అభినందనలు



**కంకిపాడు,డిసెంబర్ 11 (వార్తాప్రభ) :** మండలంలోని ఉప్పలూరు గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు అన్నే ధనయ్య గత కొద్దిరోజుల్లో విదేశాల్లో ఉండి పర్యటన ముగించుకొని స్వగ్రామం వచ్చిన సందర్భంగా మరియు మార్కెట్ యార్డ్ చైర్మన్ గా త్వరలో బాధ్యతలు చేపడుతున్న సందర్భంగా టిడిపి నాయకులు వలసాని రాధాకృష్ణ, కొండవీటి శివయ్య, కలపాల రాజేష్, వెంగళరావు, పొమ్మిడి వీరస్వామి, మల్లికార్జునరావు, శ్రీహరి తో సన్మానించి పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలియజేశారు.

## వృద్ధులకు,వికలాంగులకు దుప్పట్లు పంపిణీ..



**పెనుగంచిప్రోలు,డిసెంబర్ 11 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలం లోని కొల్లి కోళ్ళ, వెల్లటి పాడు..గ్రామాలల్లో బుధవారం అమ్మ నాన్న సోషల్ సేవా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో వృద్ధులకు, వికలాంగులకు, అంధులకు సుమారు 35 మందికి దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో అమ్మ నాన్న సోషల్ సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు, మరియు కన్వీనర్ దోర్నాల. నాగయ్య ముఖ్య అతిథిగా పాల్గొని దుప్పట్లు పంపిణీ చేశారు.అలాగే కొల్లికోళ్ళ గ్రామ సర్పంచ్ జొన్న ల గడ్డ. కిశోర్,ఉపసర్పంచ్ పెరుగు. నరసింహారావు, జొన్న ల గడ్డ. వెంకటేశ్వర రావు,మాజీ సర్పంచ్ గోపాలరావు పాల్గొన్నారు. అలాగే వెల్లటి పాడు గ్రామం లోలారెడ్డి దానియేలు,పి. గోపాల్ పాల్గొన్నారు.డాక్టర్. బి ఆర్. అంబేద్కర్ సెంటర్ లో ఈ కార్యక్రమం నిర్వహించారు.

## ఎస్.ఎల్.డి.పి. ట్రైనింగ్ ప్రోగ్రాములు సందర్శించిన విద్యాశాఖ అధికారి



**ఆగిరిపల్లి,డిసెంబర్ 11 (వార్తాప్రభ) :** హీల్ ప్యారడైజ్ తోటపల్లి,ఆగిరిపల్లి నందు జరుగుతున్న 4 వ స్పెల్ ఎస్.ఎల్.డి.పి. ట్రైనింగ్ ప్రోగ్రాం ను కృష్ణా జిల్లా విద్యాశాఖ అధికారి పి.వి. జె.రామారావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్లోబల్ లీడర్ గా ప్రధానోపాధ్యాయులు ఎదిగితేనే విద్యార్థులను గ్లోబల్ స్టూడెంట్ గా తీర్చగలరని తెలిపారు. ప్రస్తుతం రియల్ టైం గవర్నెన్స్ లో ఉన్నామని దానికి అనుగుణంగా లీడర్స్ గా తమని తాము మలచుకోవాలని పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయులు పరిధి చాలా విశాలమైనదని ప్రతి క్షణం స్కూల్ లో జరిగే అన్ని కార్యక్రమాలను పర్యవేక్షించాలని లేక పోతే లీడర్ గా ఎదగలేరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం నందు కృష్ణా ఏ.ఎం.ఓ. ఆర్ శ్యామ సుందరరావు ,ఆగిరిపల్లి ఎం. ఈ . ఓ.ఆనంద్ కుమార్ పాల్గొన్నారు.



స్థానిక గ్రామ సచివాలయం-3 ఆవరణలో బుధవారం నిర్వహించిన రెవిన్యూ సదస్సు.ఈ రెవిన్యూ సదస్సు లో రైతుల నుంచి వారి వారి సమస్య లపై 47 అర్జీలు స్వీకరించినట్లు స్థానిక తహశీల్దార్ గద్దం బాలకృష్ణారెడ్డి తెలిపారు.

-మైలవరం,డిసెంబర్ 11 (వార్తాప్రభ) :

## కేంద్ర రైల్వే శాఖ మంత్రిని కలిసిన కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్

- కాకినాడ జిల్లాలో పెండింగ్ రైల్వే ప్రాజెక్టులు, రైల్వే హాల్టుల కోసం వినతి
- సానుకూలంగా స్పందించిన మంత్రి అశ్విని వైష్ణవ్



**కాకినాడ, డిసెంబర్ 11 (వార్తాప్రభ) :** కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ మంగళవారం ఢిల్లీలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కాకినాడ జిల్లాలో పెండింగ్ లో ఉన్న రైల్వే ప్రాజెక్టులు, పలు స్టేషన్లో రైల్వే హాల్టులు కోరుతూ వినతిపత్రం సమర్పించారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న కాకినాడ జిల్లాలో పలు ప్రాంతాల్లో ప్రయాణికుల భద్రత, ట్రాఫిక్ నియంత్రణకు ఆర్ యు బి, ఆర్ఓబి లు నిర్మించాలని కోరారు. అలాగే రైల్వే స్టేషన్లో ప్రయాణికులకు సౌకర్యాలను మెరుగుపరచాలని కోరారు. దీంతోపాటు కాకినాడ జిల్లాలో పలు రైల్వే స్టేషన్లో ప్రధాన ట్రైన్స్ కు హాల్టులు కావాలని స్థానిక ప్రజల నుండి అభ్యర్థనలు వస్తున్నాయని, వాటిని పరిగణలోకి తీసుకుని హాల్ట్ లు మంజూరు చేయాలని కోరారు. వీటిలో ముఖ్యంగా ప్రఖ్యాత పుణ్యక్షేత్రం అన్నవరంలో వందే భరత్ ఎక్స్ ప్రెస్ కు, రత్నాచల్, జన్మభూమి ట్రైన్స్ కు పిఠాపురంలో, బొకారో, గుంటూరు-రాయగడ ట్రైన్స్ కు గొల్లప్రోలు హాల్ట్ లు కల్పించాలని కోరారు.అలాగే కాకినాడ జిల్లాలో రద్దీ ఎక్కువగా ఉండే సామర్లకోట జంక్షన్ రైల్వే స్టేషన్లో గౌహతి, నాగావళి, నాందేడ్ ఎక్స్ ప్రెస్ ట్రైన్స్ కు హాల్ట్ కల్పించాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కేంద్ర రైల్వే శాఖ మంత్రి ఆంధ్రప్రదేశ్ లో రైల్వేల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, పెండింగ్ ప్రాజెక్టులు త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు,కొత్త హాల్ట్ ల మంజూరుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు.

## చిట్టి సుబ్రహ్మణ్య ఘనాపాఠి చేసిన సేవలు మరువరానివి

- అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్.



**అవనిగడ్డ,డిసెంబర్ 11 (వార్తాప్రభ) :** భారతీయ సంస్కృతికి మూలమైన వేదాలను భావితరాలకు అందించడానికి చిట్టి సుబ్రహ్మణ్య ఘనాపాఠి చేసిన సేవలు మరువరానివని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. అవనిగడ్డ కేంద్రంగా ఎందరో వేద పండితులను తయారు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. బ్రహ్మశ్రీ చిట్టి సుబ్రహ్మణ్య ఘనాపాఠి శత జయంతి మహోత్సవం పురస్కరించుకొని బుధవారం స్థానిక శ్రీ సీతారామ వేద శాస్త్ర పరిషత్ మందిరంలో షోడ శతమ వార్షిక వేద సభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద సభకు ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ముప్పై ఏళ్ల క్రితం తాను కంచి పీఠాధిపతి శ్రీ జయేంద్ర సరస్వతి స్వామిని కలవడానికి వెళితే అవనిగడ్డ నుంచి వచ్చానని చెబితే చిట్టి సుబ్రహ్మణ్యం ఘనాపాఠి గురించి అడిగారని బుద్ధప్రసాద్ గుర్తుచేస్తూ, వారి ఖ్యాతే కాకుండా అవనిగడ్డ ప్రఖ్యాతి కూడా వేద విద్యారంగంలో పెంచారని తెలిపారు. ఒకప్పుడు దివిసీమ ఎందరెందరో ప్రఖ్యాత వేద పండితులకు నిలయంగా ఉండేదన్నారు. ఆ పరంపరలో దివిసీమ ఖ్యాతిని సుబ్రహ్మణ్య ఘనాపాఠి నిలిపారన్నారు. రాష్ట్రంలో ఏ ప్రసిద్ధ దేవాలయానికి వెళ్లినా వారి శిష్యులు కనిపిస్తారన్నారు. వేద వాంగ్మయం జాతికి అందచేయబడిన గొప్ప సంపద అని, దానిని సందర్శించి అందులోని ఆధ్యాత్మిక, వైజ్ఞానిక విశేషాలను భావితరాలకు అందచేయవలసిన అవసరం ఉందన్నారు. అందుకు సుబ్రహ్మణ్య ఘనాపాఠి జీవితం నేటి వేద పండితులకు స్ఫూర్తినిస్తుందన్నారు. ఈ సభలో మహా మహోపాధ్యాయ రాష్ట్రపతి సమ్మానిత బ్రహ్మశ్రీ విశ్వనాథ గోపాలకృష్ణ శాస్త్రి, టీటీడీ శ్రీ వేంకటేశ్వర ఉన్నత వేదాధ్యయన సంస్థ ప్రాజెక్టు ఆఫీసర్ దువ్వూరి ఫణి యజ్ఞేశ్వర యాజులు, వేద నిధి బ్రహ్మశ్రీ దెందుకూరి వేంకటేశ్వర ఘనాపాఠి పౌండరీక యాజులు ప్రసంగించారు. కార్యక్రమాన్ని చింతపల్లి సుబ్రహ్మణ్య శర్మ, చిట్టి చంద్రశేఖర శర్మ, మార్తి సత్యనారాయణ శర్మ పర్యవేక్షించారు. ఈ శత జయంతి వేడుకలకు రాష్ట్రం నలుమూలల నుంచి వేద పండితులు తరలి వచ్చారు. ఈ సందర్భంగా అతిథులను ఘనంగా సత్కరించారు.

## కమ్యూనిటీ-సెంట్రిక్ ఇన్నోవేషన్ విత్ డిజైన్ థింకింగ్ పై వర్క్ షాప్



**మైలవరం,డిసెంబర్ 11 (వార్తాప్రభ) :** స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ డిపార్ట్మెంట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని విద్యార్థులకు సిఎస్ఐ,ఎసిఎం (CSI,ACM) ఎల్.బి.ఆర్.సి.ఇ స్టూడెంట్ బ్రాంచ్ వారి ఆధ్వర్యంలో "కమ్యూనిటీ-సెంట్రిక్ ఇన్నోవేషన్ విత్ డిజైన్ థింకింగ్"పై 4 రోజులు వర్క్ షాప్ బుధవారం ప్రారంభ మయ్యింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్వేచ్ఛఏపి సాఫ్ట్వేర్ ఇంజనీర్, సెక్రటరీ సిహెచ్.నాగమల్లేశ్వరి విచ్చేశా రు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రపంచం లో మనం ఎదుర్కొంటున్న సంక్లిష్ట సవాళ్లను పరిష్కరించడానికి సాంప్రదాయ విధానాలకంటే ఎక్కువ అవసరం అన్నారు.ఇక్కడే డిజైన్ థింకింగ్ అడుగులు వేస్తుందని అన్నా రు.కళాశాల ప్రిన్సిపాల్ డా. కె.అప్పారావు మాట్లాడుతూ కమ్యూనిటీ-సెంట్రిక్ ఇన్నోవేషన్ ఈ నైతికతను ప్రతిబింబిస్తుందనీ, డిజైన్ థింకింగ్ను సమగ్రపరచడం ద్వారా, మనం సవాళ్లను అవకాశాలుగా మరియు ఆలోచనలను కార్యాచరణ పరిష్కారాలుగా మార్చడం ద్వారా సృజనాత్మకతకు నిర్మాణాన్ని తీసుకు వస్తామని పేర్కొన్నారు.ఐటి (IT) విభగాధిపతి డా.బి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ వర్క్షాప్ కేవలం నైపుణ్య అభివృద్ధికి వేదిక మాత్రమే కాదనీ, సానుభూతిని పెంపొందించడా నికి, సృజనాత్మకతను వెలికితీయడా నికి, సహకారాన్ని ప్రేరేపించడానికి ఇది ఒక వేదిక అన్నారు.ఈ అనుభవంలో పూర్తిగా మునిగిపోవాలని, ధైర్యంగా ప్రశ్నలు అడగాలని, విభిన్న దృక్కోణాల ను పంచుకోవాలని,ప్రతి కార్యకలాపాన్ని ఓపెన్ మైండ్తో సంప్రదించాలని నేను మీలో ప్రతి ఒక్కరినీ కోరుతున్నానని అన్నారు.7 ఇంజనీరింగ్ విభాగాలకు చెందిన 200 మందికి పైగా విద్యార్థులు ఈ 4 రోజుల వర్క్ షాప్ లో పాల్గొంటా రని తెలియజేశారు.ఈ కార్య క్రమానికి కోఆర్డినేటర్స్ గా సిహెచ్. పూర్ణ వెంకట శ్రీనివాసు, జి. రాజేంద్ర,జె.గీతరేణుక ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులో వంద రకాలు పైగా సమస్యలు పరిష్కారం

- మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గోపు సత్యనారాయణ



**మచిలీపట్నం,డిసెంబర్ 11 (వార్తాప్రభ) :** బందరు మండలం పరిధిలో కానూరు పంచాయితీ నందు కృష్ణ జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మెన్ గోపు సత్యనారాయణ ,డిప్యూటీ తహశీల్దార్ సత్య ల అధ్యక్షతన 4వ రోజు మీ భూమి మీ హక్కు రెవిన్యూ సదస్సు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ సదస్సులో భూమి కొనుగోలు, దాన విక్రయము, భాగ పంపిణీలు ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని రెవెన్యూ రికార్డులలో పేరు నమోదు చేసుకొనుట కొరకు,పట్టాదారుడు మరణించిన ఎడల వారి వారసులు రెవెన్యూ రికార్డుల్లో పేరు నమోదు చేసుకోవడానికి దోహదం చేస్తుందని ఆయన వెల్లడించారు. అలాగే గ్రామంలోని ప్రభుత్వ భూముల ఆక్రమణలు తొలగించుట కొరకు,నీటి తీరువా డిమాండు సరిచేసుకొనుటకు మరియు చెల్లించుటకు,రెవెన్యూ శాఖకు సంబంధించి జి ఎస్ డబ్ల్యూ ఎస్ లో గల 100 రకాల పౌర సేవలను ఉచితంగా వినియోగించుకొనుట పలు సమస్యలు పరిష్కరించబడతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లంకె నారాయణ ప్రసాద్ ,మండల పార్టీ అధ్యక్షులు కుంచె దుర్గా ప్రసాద్ ,క్లస్టర్ ఇన్చార్జి తలారి సోమ శేఖర్ ,రెవిన్యూ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ దివి మహేష్ , పీత రాము ,బొమ్మిడి ఏడుకొండలు , గోపు వెంకట రమణ ,చెక్క ఏడుకొండలు , రెవిన్యూ , సచివాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## స్థానిక ప్రభుత్వాలు సుస్థిర లక్ష్యాల సాధించే అంశాలపై శిక్షణ




**వీరులపాడు,డిసెంబర్ 11 (వార్తాప్రభ) :** స్థానిక ప్రభుత్వాలు సుస్థిర అభివృది లక్ష్యాల సాధించే అంశాలపై బ్యాచీల వారి గా రెండు రోజుల శిక్షణా తరగతులు వీరుల్లపాడు మండలము లో నిర్వహించడం జరిగినది . ఈ శిక్షణా తరగతులకు మండల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మీర్జావలి, వీరభద్రరావు ఈ శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణా తరగతులకు అన్ని గ్రామాల సచివాలయం సిబ్బంది, గ్రామ కార్యదర్శులు హాజరయ్యారు.

## ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నూజివీడులో మెగా జాబ్ మేళా ఏర్పాటు



**నూజివీడు,డిసెంబర్ 11 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నూజివీడులో మెగా జాబ్ మేళా ఏర్పాటు చేయడానికి నిర్ణయించారు. రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి సూచన మేరకు ఏలూరు జిల్లా వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించే దిశగా భారీ జాబ్ మేళాకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈనెల 20వ తేదీన నూజివీడులోని ట్రిబుల్ ఐటీ క్యాంపస్ లోని స్టూడెంట్ ఆక్టివిటీ సెంటర్ ఆడిటోరియంలో ఈ మేళాను నిర్వహిస్థారు. దాదాపు 40 కంపెనీలు వేరు వేరు ఉద్యోగ అర్హతలు ఉన్న యువతి యువకులకు ఉద్యోగాలు కల్పించేందుకు ఏర్పాటు చేస్తున్నాయి. ఎస్.ఎస్. సి, ఇంటర్, ఐటిఐ, డిప్లమా, బిటెక్, బి ఫార్మసీ, డిగ్రీలు పూర్తి చేసిన వారికి ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, చెన్నైలలో ఉన్న అనేక సంస్థలు ఉద్యోగ అవకాశాలు కల్పించబోతున్నాయి. దీనికి సంబంధించి ఒక పోస్టర్ను గౌరవ మంత్రివర్యులు శ్రీ కొలుసు పార్థసారథి గారు ఇవాళ ఆవిష్కరించారు. ఏలూరు జిల్లాలోని యువతి యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## అప్పనవీడు హైస్కూల్ పూర్వ విద్యార్థి మొవ్వా రమేష్ కు అభినందనలు



**హనుమాన్ జంక్షన్,డిసెంబర్ 11 (వార్తాప్రభ) :** అప్పనవీడు జిల్లా హైస్కూల్ పూర్వ విద్యార్థి మొవ్వా రమేష్ , రంగవేణి దంపతులు వితరణతో పాఠశాల ప్రవేశములో గల పంట బోదేపై కాంక్రీట్ వంతెన నిర్మాణం బుదవారం చేపట్టారు. హైవే నుండి గేటు వరకు సిమెంట్ రోడ్డు నిర్మాణము కూడా ప్రారంభించారు. మొవ్వా రమేష్ దాతృత్వానికి అభివృద్ధి కమిటీ చైర్మన్ మారుబోయిన కోటేశ్వరరావు , ప్రధానోపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులందరూ దాత రమేష్ ను అభినందించారు.

## రాష్ట్రస్థాయి జంప్ రోప్ పోటీలకు ఎంపికైన ఏకత్వా విద్యార్థులు




**వీరులపాడు,డిసెంబర్ 11 (వార్తాప్రభ) :** వీరులపాడు మండలంలోని పొన్నవరం గ్రామంలో గల ఏకత్వ పాఠశాల ఎనిమిదవ తరగతి విద్యార్థులు కిలారు ధరణి శ్రీ , అంకెం లిఖిత శ్రీ, కొండ్రు సన్నీ, నన్నపనేని సాయి కమల్, ఏడవ తరగతి విద్యార్థులు ఉప్పులూరి రామ్ తేజ్, శీలం నయన శ్రీ, షేక్ అయేషా, అంకెం పూజిత ఐదవ రాష్ట్రస్థాయి జంప్ రోప్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు అడపా నాగ సూర్యవతి బుధవారం తెలిపారు. ఈ పోటీలు అన్నమయ్య జిల్లాలో డిసెంబర్ 14 15వ తేదీలలో అన్నమయ్య జిల్లా జంప్ రోప్ అసోసియేషన్ ఆధ్వర్యంలోజరుగుతున్నాయని అన్నారు. ఈ సందర్భంగా సూర్యవతి మాట్లాడుతూ తమ పాఠశాలలో చదువులతోపాటు ఆటపాటలకు కూడా ప్రాధాన్యతనిస్తామని అన్నారు. అంతేకాకుండా సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీసే కార్యక్రమాలను ఎన్నో చేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో పాఠశాల ఫౌండర్స్, డైరెక్టర్స్ అమరనేని మనోజ్, సింధూర రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థి విద్యార్థులను ఘనంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ విద్య విభాగాధిపతి విజయ్ కుమార్ గోగులమూడి, పిఈటీ నాగమణి పాల్గొన్నారు.

## మార్కెటింగ్ యార్డ్ లో 149 బోరాలు కోనుగోలు

- మద్దతు ధర 7421 రూపాయలు



**కంచికచర్ల,డిసెంబర్ 11 (వార్తాప్రభ) :** కంచికచర్ల మార్కెటింగ్ యార్డ్ లో బుధవారం నాడు రైతులు తీసుకు వచ్చిన పత్తి ని సిసిఐ వారు కోనుగోలు చేయడం జరిగిందని కార్యదర్శి శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంచికచర్ల మార్కెటింగ్ యార్డ్ లో 149 పత్తి బోరెలను 6 గురు రైతులు తీసుకురాగా వారి వద్ద నుంచి సిసిఐ బయ్యర్ నాయక్ 149 బోరాలను క్వింటాకు 7,421 రూపాయల చొప్పున కోనుగోలు చేయడం జరిగిందని కార్యదర్శి శ్రీనివాసరావు తెలిపారు. ప్రభుత్వ ప్రకటించిన మద్దతు ధర మేరకు రైతులనుంచి పత్తిని కొనుగోలు చేస్తామని సీసీఐ అధికారులు తెలిపారు.పత్తిని సిసిఐ ద్వారా అమ్ముకోవాలని, రైతులు పండిన పంటను ఈ క్రాఫ్ చేయుంచుకోవలని అధికారులు తెలిపారు,తేమ శాతాన్ని బట్టి ధరలు నిర్ణయిస్తారని దళారుల చేతిలో రైతులు మోసపోకుండా ఉండేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందని సిసిఐ బయ్యర్ నాయక్ తెలిపారు.

## శ్రీ స్వామివారిని దర్శించుకున్న సీనియర్ సివిల్ జడ్జి వాసుదేవ్



**గుడివాడ,డిసెంబర్ 11 (వార్తాప్రభ) :** స్థానిక పాటిమీద -జగన్నాధపురం లో వేంచేసి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానమునకు గుడివాడ న్యాయస్థానముల సీనియర్ సివిల్ జడ్జి గారు గౌరవనీయులు శ్రీ వాసుదేవ్ గారు మరియు కుటుంబ సభ్యులు శ్రీ స్వామి వారి దర్శనార్థం విచ్చేయగా.. ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితులచే వేదమంత్రోచ్చరణ ద్వారా ఆశీర్వచనం మరియు తీర్థ ప్రసాదములు శ్రీ స్వామివారి ప్రతిమ అందజేశారు. అలాగే శ్రీ స్వామి వారి దేవస్థానంలో నిర్వహించబడే వార్షిక ధనుర్మాస కార్యక్రమమునకు విచ్చేయవలసినదిగా కోరుతూ ఆహ్వాన పత్రికను కూడా ఆలయ కార్య నిర్వహణ అధికారి శ్రీ కందుల వేణుగోపాలరావు అందజేసిన్నట్లు తెలియజేశారు.

## అనుభవం ద్వారా సంపాదించిన వైద్య విజ్ఞానాన్ని ఆర్ఎంపీలు సరియైన మార్గంలో అందించాలి..

**● ఐఎంఏ రాష్ట్ర చైర్మన్ శ్రీనివాసచార్యులు ● రైజ్ హాస్పిటల్స్, గుడివాడ వారి ఆధ్వర్యంలో బేసిక్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ సమావేశం.. ● ఫెడరేషన్ నాయకులు నండూరి, సాగిరాజు, కోలాల నేతృత్వంలో 250 మందితో విజయవంతమైన సమావేశం..**

**గుడివాడ,డిసెంబర్ 11 (వార్తాప్రభ) :** బేసిక్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ఆంధ్ర ప్రదేశ్ కృష్ణా జిల్లా శాఖ, గుడివాడ ఏరియా మీటింగ్ స్థానిక ఆంజనేయ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఐఎంఏ రాష్ట్ర చైర్మన్ బృందావనం శ్రీనివాసచార్యులు హాజరయ్యారు. సమావేశాన్ని ఉద్దేశించి శ్రీనివాసచార్యులు మాట్లాడుతూ తమ పరిధిలో మాత్రమే ప్రాథమిక వైద్యం అందించాలని గ్రామీణ వైద్యులకు సూచన చేశారు. ముఖ్యంగా షుగర్ వ్యాధిగ్రస్తులకు సెలైన్లు ఇవ్వకపోవడం మంచిదని, అనుభవం ద్వారా సంపాదించిన వైద్య విజ్ఞానాన్ని భ్రష్టు పట్టనీయకుండా సరియైన మార్గంలో ప్రాథమిక వైద్య సేవలు అందించాలని ఆర్ఎంపీలకు ఉపదేశించారు. రైజ్ హాస్పిటల్ గుడివాడ వారు ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి బేసిక్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, మరియు రాష్ట్ర ఫెడరేషన్ వ్యవస్థాపక ప్రధానకార్యదర్శి కరెళ్ల గణపతి సభకు అధ్యక్షత వహించి ప్రసంగించారు. గ్రామీణ వైద్యులు ఏర్పాటు చేసుకునే సీఎం ఇ క్లాసులకు గైర్హాజరు కాకూడదన్నారు. రైజ్ హాస్పిటల్స్ అధినేత ఎముకల వైద్య నిపుణులు లల్కీ చీకటి ఎముకలు కీళ్ల వ్యాధులపై సభ్యులకు వివరణ ఇచ్చారు. రాష్ట్ర ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు యామితి నాగేశ్వరరావు (ఒంగోలు) సంఘాలన్నీ పటిష్టంగా ఉండాలని ప్రభుత్వం వద్దకు ఒకే తాటి





మీద వెళితే బలిష్టంగా ఉండి అధికారులకు చేరువుతామని చెప్పారు. మరో చీఫ్ గెస్ట్ మున్సిపల్ మాజీ చైర్మన్ లంకదాసరి ప్రసాదరావు మాట్లాడుతూ గ్రామీణ వైద్యులకు ఏర్పడే సమస్యల్లో తక్షణం స్పందిస్తానని, గతంలో కరోనా సమయంలో హనుమాన్ జంక్షన్ ఆర్ఎంపి వైద్యులు ప్రాక్టీస్ చేయరాదని డిఎస్పి హుకుం జారీ చేయగా పరిష్కరించామని చెప్పారు. ఫెడరేషన్ నాయకులు నండూరి ఉమాశంకర్, సాగిరాజు ఉదయభాస్కర్ రాజు, కోలా వెంకటేశ్వరరావుల నేతృత్వంలో 250 మందితో సమావేశాన్ని జరపడం ద్వారా ఘనవిజయం సాధించారు. పై కార్యక్రమంలో బిహెచ్ఎంపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటి బాబు, రాష్ట్ర ఫెడరేషన్ నాయకులు మాధురి, వెంకటేశ్వరరావు, నాగి పోగు కోటేశ్వరరావు, కరేళ్ల ముక్తేశ్వర రావు, పంగా ఎర్రం నాయుడు, గుదే నాగచంద్రశేఖర్, అగ్నిహొత్రం ఫణి గోపాల్, చీకుర్తి ప్రదీప్ కుమార్, ఎర్రం శెట్టి శివప్రసాద్, వాతాడి వెంకటరమణ, బొల్లవరపు రాజు, పాలన అశోక్, కడిమెళ్ళ నర్సరాజు, రమేష్ బాబు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## 13న "రైతన్నకు అండగా వైఎస్ఆర్సిపి" నిరసన కార్యక్రమం

**● ప్రచార కరపత్రాలు ఆవిష్కరించిన గుడివాడ వైఎస్ఆర్సిపి నాయకులు.. ● రాష్ట్రంలో నష్టపోతున్న రైతన్నలను ఆదుకోవాలన్నదే మా నినాదం-వైఎస్ఆర్సిపి..**



**గుడివాడ,డిసెంబర్ 11 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో నష్టపోతున్న రైతన్నలకు అండగా నిలుస్తూ, వారిని ఆదుకోవాలన్న నినాదంతో ఈనెల 13న నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నామని గుడివాడ వైఎస్ఆర్సిపి నాయకులు తెలియజేశారు. వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో జరగనున్న "రైతన్నకు అండగా వైఎస్ఆర్సిపి" నిరసన కార్యక్రమ ప్రచార కరపత్రాలను పార్టీ నేతలతో కలిసి వైసిపి జిల్లా అధికార ప్రతినిధి ఎం.వీ.నారాయణరెడ్డి స్థానిక భయ్యా వారి వీధిలోని పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మండలి హనుమంతరావు కార్యాలయంలో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ సీపీ నాయకులు మాట్లాడుతూ రైతన్నకు మద్దతుగా 'ఈనెల 13న అన్ని జిల్లా కేంద్రాల్లో కలెక్టరేట్లకు వెళ్లి వినతిపత్రాలు ఇస్తామన్నారు. వరి రైతులను ఆదుకోవాలనేది మా నినాదమన్నారు. రాష్ట్రంలో వరి వేసిన రైతుల పరిస్థితి అత్యంత దారుణంగా ఉందని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఏడాది అకాల వర్షాలతో రైతులు చాలా నష్టపోయారని, ధాన్యం దిగుబడి తగ్గిపోయిందని, రైతులకు కనీస మద్దతుధర దక్కడం లేదన్నారు. మంత్రి నాదెండ్ల ప్రతీ గింజా ప్రభుత్వమే కొంటుందని చెప్పిన మాటలు నీటి మీద రాతలేనని వైసిపి నాయకులు మండిపడ్డారు. వైఎస్సార్సీపీ అధికారంలో ఉన్నప్పుడు కనీస మద్దతు ధరకంటే ఎక్కువకే ధాన్యాన్ని కొన్నామని నాయకులు గుర్తు చేశారు. చంద్రబాబు ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వమని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు 20 వేలు ఇస్తామన్నారు కానీ నయాపైసా ఇవ్వలేదని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరచి, ధాన్యం కొని రైతులను ఆదుకోవాలి' అని గుడివాడ వైసీపీ నేతలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుడివాడ వైఎస్ఆర్సిపి మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ బాజీ, వైయస్సార్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి తులిమిల్లి యషయ్య, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు వెంపటి సైమన్, పార్టీ నాయకులు కొంకితల ఆంజనేయ ప్రసాద్, చుండూరి శేఖర్, టీ.వీ.రమణ కుమార్, తాళ్లూరి ప్రశాంత్, షేక్ సయ్యద్, మద్దాలి సురేఖ, దూడ్ల వెంకటేశ్వరరావు, అబ్దుల్లా బేగ్, లంకపల్లి జర్మియ తదితరులు పాల్గొన్నారు.

## గుడివాడ మనది అన్న ఆలోచన ప్రతి ఒక్కరిలో రావాలి..

**● అప్పుడే స్వచ్ఛ గుడివాడ రూపకల్పన సాధ్యం.. ● 8వ రోజుకు చేరిన "మీకోసం మీ వేనిగండ్ల" ఉదయపు పర్యటన.. ద్విచక్ర వాహనంపై ప్రధాన రహదారుల్లో పర్యటించిన ఎమ్మెల్యే.. క్షేత్రస్థాయిలో శానిటేషన్ సమస్యలపై.. మున్సిపల్ పారిశుధ్య కార్మికులతో మాట్లాడిన ఎమ్మెల్యే రాము**



**గుడివాడ,డిసెంబర్ 11 (వార్తాప్రభ) :** గుడివాడ మనది అన్న ఆలోచన ప్రతి ఒక్కరిలో రావాలని అప్పుడే స్వచ్ఛ గుడివాడ రూపకల్పన సాధ్యమవుతుందని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. గుడివాడ పట్టణంలో పారిశుధ్య మెరుగుకు.. ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే వెనిగండ్ల రాము నిర్వహిస్తున్న "మీకోసం మీ వెనిగండ్ల" ఉదయపు పర్యటనలు 8వ రోజుకు చేరుకున్నాయి. బుధవారం ఉదయం పట్టణంలోని పలు ప్రాంతాల్లో ద్విచక్ర వాహనంపై పర్యటించిన ఎమ్మెల్యే రాము.. ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పలుచోట్ల త్రాగునీటి పైపుల లీకేజీలను గుర్తించిన ఎమ్మెల్యే రాము.. వాటికి మరమ్మతులు నిర్వహించాలంటూ మున్సిపల్ అధికారులకు సూచించారు. పలు ప్రాంతాల్లో విధులు నిర్వహణలో ఉన్న పారిశుధ్య కార్మికులతో ఎమ్మెల్యే రాము మాట్లాడారు. క్షేత్రస్థాయిలో శానిటేషన్ మెరుగుకు తీసుకోవాల్సిన చర్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ గుడివాడ పట్టణ అభివృద్ధి, పారిశుధ్య మెరుగు కోసం ఉదయపు పర్యటనలు నిర్వహిస్తున్నానని పేర్కొన్నారు. కొందరి నిర్లక్ష్యం వల్ల ఎంత కష్టపడిన ప్రయోజనం లేకుండా పోతుందన్నారు. ఇక ఉపేక్షించేది లేదని పారిశుధ్య సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై జరిమానాలు విధిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము హెచ్చరించారు. ఎమ్మెల్యే రాము పర్యటనలో టిడిపి నాయకులు చేకూరు జగన్ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆలపాటికి మద్దతు తెలిపిన పి టి ఎల్ పి యు

**● ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే సౌమ్యను సన్మానించిన పిటిఎల్పి యూనియన్ సభ్యులు**



**నందిగామ,డిసెంబర్ 11 (వార్తాప్రభ) :** కృష్ణ – గుంటూరు ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఎన్డీఏ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు మద్దతు తెలిపిన ప్రైవేటు టీచర్స్,లెక్చరర్స్, ప్రొఫెసర్స్ యూనియన్ సభ్యులకు ప్రభుత్వ విప్,శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య అభినందించారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో పి టి ఎల్ పి యు రాష్ట్ర అధ్యక్షులు కే బాబ్జి ఉపాధ్యక్షులు ఏ కిషోర్ కృష్ణాజిల్లా అధ్యక్షులు సూర్యం మరియు యూనియన్ సభ్యులు అందరూ కలిసి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యను దృశ్యాలతో సత్కరించారు. అనంతరం రానున్న ఎమ్మెల్సీ పట్టబద్రులు ఎన్నికలలో భాజపా,జనసేన పార్టీలు బలపరిచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు తమ పూర్తి మద్దతును యూనియన్ సభ్యులు తెలిపారు.

## 13న కృష్ణాజిల్లా గ్రంథాలయ ఉద్యోగుల ఆత్మీయ సమావేశం..

**వేదిక : ఠాగూర్ మెమోరియల్ గ్రంథాలయం, విజయవాడ..**



**గుడివాడ,డిసెంబర్ 11 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు మరియు అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సర్వసభ్య సమావేశం ఈనెల 13వ తేది శుక్రవారం ఉదయం 9గం॥లకు విజయవాడ -మహాత్మాగాంధి రోడ్ లోని ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో నిర్వహించనున్నట్లు షాగులాబ్ చంద్ ప్రథమశ్రేణి శాఖా గ్రంథాలయం గ్రేడ్ 1 లైబ్రేరియన్ కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల పూర్వాధ్యక్షులు బీరం వెంకటరమణ తెలిపారు. ఈ సమావేశంలో ఎన్నికలు నిర్వహణ రాష్ట్ర సంఘ మరియు ఎన్జీవో జెఏసి నాయకులు, ఉద్యోగ మిత్రులు, శాశ్వత మరియు అవుట్ సోర్సింగ్ సిబ్బంది అందరూ తప్పనిసరిగా హాజరుకావాలని రమణ విజ్ఞప్తి చేశారు. గ్రంథాలయ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అందరూ కలసికట్టుగా సమన్వయంతో ముందుకు వెళతామని బీరం వెంకటరమణ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## డ్రైనేజీలు ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు

**● పురపాలక సంఘం కమిషనర్ ఈవి రమణబాబు**



**నందిగామ,డిసెంబర్ 11 (వార్తాప్రభ) :** డ్రైనేజీలు ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకో వడం జరుగుతుందని ఆక్రమణదారు లకు పురపాలక సంఘం కమిషనర్ ఈ.వి రమణబాబు హెచ్చరించారు. బుధవారం పట్టణంలోని 13వ వార్డులో మురుగు కాలువలను ఆక్రమించుకొని వ్యాపారాలు నిర్వహిస్తున్న వారిని తక్షణమే తొలగించవలసినదిగా టౌన్ ప్లానింగ్ అధికారులను కమిషనర్ ఆదేశించారు.పశువుల ఆసుపత్రి వద్ద ఉన్న డ్రైనేజీ ఆక్రమణకు గురై పూర్తిగా బ్లాక్ అయి మురుగునీరు రోడ్డు మీద వస్తున్న స్థితిని పరిశీలించిన కమిషనర్ వెంటనే పూడిక తీయించవలసినదిగా శానిటేషన్ సిబ్బందికి ఆదేశించారు. అనంతరం ఐదో వార్డులోని రామాలయ వీధిని సందర్శించిన కమిషనర్ ఆక్రమణలకు హెచ్చరికలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో భాజాపా నియోజకవర్గ కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య, 13వ వార్డు ఇన్చార్జి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు, నియోజవర్గ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ ఖాజా, మునిసిపల్ ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ టి గురునాథం, పట్టణ సర్వే డి విశ్వనాథం మరియు వార్డు సచివాలయ శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంట్ సెక్రటరీ పాల్గొన్నారు.

## సరిహద్దు చెక్పోస్ట్ వద్ద ఎస్ఐ అనిల్ వాహనాల తనిఖీలు



**వీరులపాడు,డిసెంబర్ 11 (వార్తాప్రభ) :** మండల పరిధిలోని పెద్దాపురం సరిహద్దు చెక్పోస్ట్ వద్ద ఎస్సై జి.అనిల్ వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహన పత్రాలు అన్ని అందుబాటులో ఉంచుకోవాలని వాహనదారులకు ఆయన సూచించారు. విధిగా లైసెన్స్ కలిగి ఉండాలని హెల్మెట్ ధరించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## భూ హక్కుదారులకు పూర్తి హక్కులు కల్పించి.. భూ సమస్యలను పరిష్కరించేందుకే రెవెన్యూ సదస్సులు..

**● నందివాడ మండలం పోలుకొండలో రెవెన్యూ సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే... ప్రజల నుండి భూ సమస్యల అర్జీలు స్వీకరణ**

**● ప్రజలకు మంచి చేసేందుకే సీఎం చంద్రబాబు ప్రాధాన్యత : ఎమ్మెల్యే**



**గుడివాడ,డిసెంబర్ 11 (వార్తాప్రభ) :** గ్రామాల్లో నెలకొన్న భూముల సమస్యలను పరిష్కారానికే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని.. ప్రజలకు మంచి చేసేందుకే సీఎం చంద్రబాబు ప్రాధాన్యత ఇస్తున్నారని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. నందివాడ మం॥ పోలుకొండ గ్రామంలో బుధవారం జరిగిన రెవెన్యూ సదస్సులో కూటమి నాయకులు.. అధికార యంత్రాంగంతో కలిసి ఎమ్మెల్యే రాము పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని రైతులు మరియు ప్రజల నుండి స్వీకరించిన భూ సమస్యల అర్జీలను ఎమ్మెల్యే రాము పరిశీలించారు. కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సభలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ.. వైసీపీ పరిపాలనలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు గడుస్తుందని.. రాష్ట్ర అభివృద్ధితో పాటు ప్రజల సమస్యలు పరిష్కారం ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సుల రూపంలో ప్రభుత్వం ప్రజల కోసం ఒక మంచి కార్యక్రమం రూపొందించిందన్నారు. ఏపీలో ప్రజలకు ఉన్న ప్రధాన సమస్యల్లో భూ సమస్యని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం కొన్ని కార్యక్రమాలను వాళ్ల స్వలాభం కోసమే చేసుకున్నారని విమర్శించారు. భూ హక్కుదారులకు పూర్తి హక్కులు కల్పించటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే రాము అన్నారు. రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కుర్మా శ్రీనివాసరావు, సర్పంచ్ మానేపల్లి ఝాన్సీ కుమారి, తాసిల్దార్ గురుమూర్తి రెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ కిరణ్, మండల స్పెషల్ ఆఫీసర్ వెంకటరావు, ఆర్.ఐ. గణేష్, సర్పంచ్ సుబ్బారావు, మండల పార్టీ నాయకులు లక్ష్మీ వరపు శ్రీనివాసరావు, అరికపూడి రామశాస్త్రి, ఉప్పల వెంకటేశ్వరరావు, చాట్రగడ్డ రవి, తమ్మారెడ్డి శ్రీనివాసరావు, బాబ్జి, మీగడ ప్రేమ్ కుమార్, గుత్తికొండ నరసింహారావు, బొర్రా శ్రీనివాసరావు, ఐటీడీపీ కూచిపూడి అజిత్, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

## కోడంగల్ లో పశు వైద్య కళాశాల భవన నిర్మాణానికి ఒప్పందం



**హైదరాబాద్,డిసెంబర్ 11 (వార్తాప్రభ) :** పీ.వీ. నరసింహరావు పశు వైద్య విశ్వవిద్యాలయ పరిధిలో కోడంగల్ లో కొత్తగా ఏర్పాటవుతున్న పశు వైద్య కళాశాల భవనాల నిర్మాణానికి విశ్వవిద్యాలయం, రోడ్లు భవనాల శాఖ మధ్య ఒప్పందం బుధవారం బీ ఆర్ అంబేద్కర్ తెలంగాణా సచివాలయంలో పశువైద్య శాఖా ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కార్యాలయంలో కుదిరింది. ఈ కొత్త పశు వైద్య కళాశాల ప్రాంగణంలో ప్రధాన భవనం, పశు వైద్యశాల, బాలికల మరియు బాలుర వసతి గృహం మరియు ఇతర భవనాలు నిర్మించబడనున్నాయి. మొత్తం 38 ఎకరాల విస్తీర్ణంలో, సుమారు 171 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఈ భవనాలు నిర్మించబడతాయని పశు సంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి , విశ్వవిద్యాలయ ఉప కులపతి సబ్యసాచి ఘోష్ తెలియజేశారు. ఈ పశు వైద్య కళాశాల ఏర్పాటు ద్వారా కోడంగల్ ప్రాంతంలో పశుగణాభివృద్ధి జరిగి, రైతుల ఆర్థిక అభివృద్ధికి , ప్రాంతీయ అభివృద్ధికి సహకరించనున్నదని సబ్యసాచి ఘోష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్. శరత్ చంద్ర, ఎస్టేట్ ఆఫీసర్ ప్రొఫెసర్. చిన్ని ప్రీతం, రోడ్లు భవనాల శాఖ చీఫ్ ఇంజినీర్ (భవనాలు) బీ. రాజేశ్వర్ రెడ్డి మరియు SE వసంత నాయక్ పాల్గొన్నారు. ఈ కళాశాల ఏర్పాటుతో ప్రాంతీయ అభివృద్ధికి, వ్యవసాయానికి మరియు పశు వ్యవసాయ రంగానికి కీలకమైన సహకారం అందే అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు.

## గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్, పామర్రు వారి ఆధ్వర్యంలో కృష్ణా యూనివర్సిటీ అంతర్ కళాశాల పురుషుల ఖో ఖో పోటీలు





**గుడివాడ,డిసెంబర్ 11 (వార్తాప్రభ) :** టి.ఎస్.ఆర్ అండ్ ఇ.ఆర్.ఆర్. గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ పామర్రు ఆధ్వర్యంలో కృష్ణా యూనివర్సిటీ అంతర్ కళాశాల పురుషుల ఖో ఖో పోటీలు 2024 -25 ను ఏ.ఎన్.ఆర్ కాలేజ్ గుడివాడ క్రీడామైదానంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని టి.ఎస్.ఆర్. అండ్ ఇ.ఆర్.ర్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి. శ్రీనివాస్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమాన్నికి అతిథులుగా ఏఎన్ఆర్ కాలేజ్ ప్రెసిడెంట్ లింగం రామకృష్ణ ప్రసాద్, ప్రిన్సిపల్ డాక్టర్ పి.జె.ఎస్. కుమార్ లు పాల్గొన్నారనీ అని ఆర్గనైజింగ్ సెక్రటరీ అయిన టి.ఎస్.ఆర్. అండ్ ఈ.ఆర్.ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పి శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాల ఫిజికల్ డైరెక్టర్స్ క్రీడాకారులు విద్యార్థి విద్యార్థులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. కాగా ఈ పోటీలలో ఏఎన్నార్ కాలేజ్ గుడివాడ, వికాస్ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ నున్న, ఆంధ్ర లయోలా కాలేజీ విజయవాడ, డాక్టర్ ఎల్. హెచ్. ఆర్. జి. డి. సి మైలవరం, టి.ఎస్.ఆర్ అండ్ ఈ.ఆర్.ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ పామర్రు, పి.బీ.సిద్ధార్థ కాలేజ్ విజయవాడ.. కళాశాలలు పాల్గొనున్నాయి.

## ఘనంగా రోటరీ నేతలు అడుసుమిల్లి, గుళ్ళపల్లిల జన్మదిన వేడుకలు



**గుడివాడ,డిసెంబర్ 11 (వార్తాప్రభ) :** స్థానిక రాజేంద్రనగర్ లోని ఈసేవా కేంద్రం సమీపంలోని జివి పూర్ణచంద్ర రావు రోటరీ కమ్యూనిటీ హాల్లో మంగళవారం సాయంత్రం రోటరీ పూర్వాధ్యక్షులు అడుసుమిల్లి సుబ్రహ్మణ్యేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి గుళ్ళపల్లి కిరణ్ బాబుల పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రోటరీ నేతలు మాట్లాడుతూ రోటరీ క్లబ్ అభివృద్ధికి వీరు అందిస్తున్న సేవలు స్ఫూర్తిదాయకమన్నారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షులు టిఎన్ రాజశేఖర్, అట్లూరి మహదేవ్‌దేశాయి, పర్వతనేని చంద్రశేఖరరావు, గండు నరేష్, జి. వెంకటేశ్వరరావు, కొత్తపల్లి వెంకటేశ్వరరావు, నరహరశెట్టి ప్రసాద్, తుమ్మల శివాజీ కుటుంబరావు, ముళ్ళపూడి రమణమూర్తి, వై. రెడ్డియ్య చౌదరి, పొన్నూరు రామకృష్ణ, గండు నరేష్, బలుసు శంకరరావు, డా॥ మలిరెడ్డి రవికుమార్రెడ్డి, డా॥ అనుదీప్, డా॥ పొట్లూరి విశ్వేశ్వరరావు, పర్వతనేని చంద్రశేఖరరావు, ఎలక్ట్ ప్రెసిడెంట్ యలమంచిలి నాగేశ్వరరావు, నరహరశెట్టి ప్రసాద్, శ్రీనివాసరాజు, గన్నమనేని వెంకటేశ్వరరావు, ఎవిఎం మారుతీకుమార్, జాస్తి ఉమామహేశ్వరరావు, రావి శ్రీహర్ష చౌదరి, కొండపల్లి శ్రీనివాసరెడ్డి, వెంకట్రామిరెడ్డి, జ్యోతేశ్వరరావు, ప్రసాదు, వాసు, రాజేష్, పాండురంగారావు తదితరులు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యేశ్వరరావు, కిరణ్‌బాబు లు మాట్లాడుతూ సమాజ సేవలో పాల్గొనేందుకు రోటరీ తమకు చక్కని వేదికగా నిలిచిందని.. అటువంటి సంస్థ ద్వారా తాము మరింత ముందుకు వెళ్ళడం పలు సేవా కార్యక్రమంలో పాల్గొనే అవకాశం లభించడం అదృష్టంగా భావిస్తున్నామని పేర్కొన్నారు.

## రిటైర్డ్ ఏసిటివో చింతలూరి జగన్మోహనరావు కన్నుమూత



**గుడివాడ,డిసెంబర్ 11 (వార్తాప్రభ) :** రిటైర్డ్ ఏసిటివో చింతలూరి జగన్మోహన రావు (76) మంగళవారం ఉదయం విజయవాడలో కన్నుమూశారు. జగన్మోహనరావు మృతి పట్ల కృష్ణాజిల్లా విశ్వబ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు చింతలూరి సత్యనారాయణ, డా॥ పుల్లేటికుర్తి శ్రీనుబాబు, వసుధ బసవేశ్వరరావు, భవిరి శంకరనాథ్, చింతలూరి చంద్రశేఖరరావు, విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకులు సింహాద్రి కనకాచారి, కోసూరి రాజశేఖర్ తదితరులు సంతాపం తెలియజేశారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188